Crime Mirror
QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
25-1-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 74

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## దేశవ్యాప్తంగా పేదలకు
# కోటి ఇండ్ల నిర్మాణం

**తెలంగాణకు అదనంగా ఇవ్వడానికి సిద్ధం**

**కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ వెల్లడి**

**అభివృద్ధి తప్ప రాజకీయం లేదన్న బండి**

**కరీంనగర్, (క్రైమ్ మిర్రర్):** ఈ ఏడాది దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబోతున్నట్లు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ అన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. కరీంనగర్ డంప్ యార్డ్‌ను ఎత్తేస్తాం. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్రమే మంజూరు చేస్తుందని అన్నారు. . విద్యుత్ విషయంలోనూ తెలంగాణకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నా‘ అని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభాలు చేశారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో కరీంనగర్‌కు చేరుకున్న ఖట్టర్‌కు కేంద్రమంత్రి బండి సంజయ్ స్వాగతం పలికారు.

2లో



## జామ్‌నగర్‌లో అతిపెద్ద డేటా సెటర్ ?

**రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ యోచన**

2లో

## ట్రంప్ దూకుడుపై
# తొలిదెబ్బ

**సియాటిల్ ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం**

**జన్మతః పౌరసత్వం రద్దును అడ్డుకున్న కోర్టు**



# తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

**తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళిక**

**మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించాం**

**మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వండి**

**కేంద్రమంత్రి ఖట్టర్‌తో సమీక్షలో సీఎం రేవంత్ విజ్ఞప్తి**




**ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని సీఎం తెలిపారు. పీఏఎంవై (యూ)తోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖల పనితీరుపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు.**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బ్రేగంపేటలోని హోటల్ ఐటీసీ కాకతీయలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తో అర్బన్ అండ్ పవన్ సెక్టర్‌పై జరిగిన సమీక్షా సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపర్యటనలో ఉన్న కేంద్రమంత్రి ఖట్టర్ ఉదయం కరీంనగర్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ చేరుకుని సిఎంతో సమీక్షించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా

2లో

## వైకాపాలో విజయసాయి
# రాజకీయ కలకలం

**రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటన**

**రాజ్యసభకు కూడా రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి**

**తనను ఆదరించిన జగన్‌కు కృతజ్ఞతలు వెల్లడి**

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** రాజకీయాల నుంచి తప్పుకొంటున్నట్టు వైకాపా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తెలిపారు. రాజ్యసభ సభ్యత్వానికి ఈనెల 25న రాజీనామా చేస్తున్నట్టు ట్వీట్ చేశారు. విజయసాయిరెడ్డి రాజ్యసభ పదవీకాలం 2028 జూన్ వరకు ఉంది.



2లో

## దిల్‌రాజు ఇంట్లో
# ముగిసిన ఐటీ సోదాలు

**పత్రాల ఆధారంగా వివరాల సేకరణలో అధికారులు**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో ఐటీ సోదాలు ముగిశాయి. నాలుగు రోజుల పాటు దిల్ రాజు నివాసంలో సుదీర్ఘంగా తనిఖీలు చేసిన ఐటీ అధికారులు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఐటీ సోదాలు ముగిసిన తర్వాత దిల్‌రాజును శ్రీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కార్యాలయానికి తరలించారు.



## కూకట్‌పల్లి ప్లాట్ల వేలంలో
# భారీగా ధర

**గజం రూ.1.85 లక్షలు..పలికినట్లు వెల్లడి**

**ప్లాట్ల వేలం అడ్డుకుటామన్న ఎమ్మెల్యే గృహనిర్బంధం**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** : కూకట్‌పల్లి హౌజింగ్ బోర్టు స్థలాలకు భారీ ధర పలికింది. సర్కార్‌కు భారీగా ఆదాయం సమకూరింది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పశ్చిమ డివిజన్ పరిధిలోని ఖాళీ ప్లాట్ల వేలంపాట శుక్రవారం సాయంత్రం ముగిసింది. చదరపు గజం ధర అత్యధికంగా రూ.1.85 లక్షలు.. అత్యల్పంగా రూ.1.50 లక్షలు పలికింది. కేపీహెచ్‌బీ పరిధిలోని 24 స్థలాల్లో 23 స్థలాలకు వేలంపాట పక్రియ పూర్తయినట్టు అధికారులు తెలిపారు.

3లో



## మెగా కృష్ణారెడ్డి కోసం
# దావోస్ వెళ్లాలలా?

**గోదావరి జలాలు తరలిస్తుంటే ఏం చేస్తున్నారు**

**బాబుకు రేవంత్ గురు దక్షిణ చెల్లిస్తున్నారా**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

2లో

## గత పదేళ్లలో బిఆర్ఎస్
# చేసిందేమీ లేదు

**అప్పలకుప్పకు వడ్డీలు కట్టలేక పోతున్నాం**

**దావోస్‌లో తెలంగాణకు భారీగా పెట్టుబడులు**

**పటాన్‌చెరు కాంగ్రెస్ వ్యవహారంపై విచారణ**

**మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భారాస గత పదేళ్లలో రాష్ట్రాకి చేసిందేమీ లేదని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. భారాస ప్రభుత్వం తెచ్చిన పెట్టుబడులూ పెద్దగా ఏమీ లేవని చెప్పారు. ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘దావోస్‌లో ప్రత్యేక ప్రణాళికతో

2లో



2లో

## మీర్‌పేట్ మర్డర్ కేసులో
# మరింత లోతుగా విచారణ

**కాలిన స్థితిలో దొరికిన మాధవి వెంట్రుకలు**

**ఇంట్లోనే కాల్చివేసినట్లు భావిస్తున్న పోలీసులు..**

**డీఎన్ఏ పరీక్షల కోసం ల్యాబ్‌కు తరలింపు**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్‌లోని మీర్‌పేట్ మహిళ మర్డర్ కేసులో సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఇప్పటికే పోలీసులు రెండుసార్లు సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేశారు. నిందితుడు గురుమూర్తి పోలీసులకు పొంతన లేని సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. గురువారం పిల్లల స్టేట్మెంట్‌ను రికార్డు చేశారు. సంక్రాంతికి ఊరెళ్లి వచ్చిన తర్వాత కూతురు అమ్మ ఎక్కడ అని అడిగితే తన తండ్రి మౌనంగా ఉండిపోయినట్లు చెబుతోంది. ఇంట్లో భరించలేని దుర్వాసన వచ్చిందని పోలీసులకు చెప్పినట్లు సమాచారం. అటు, గురుమూర్తి ఇంటిని పోలీసులు మరోసారి తనిఖీ చేశారు. గురుమూర్తి తన భార్య మాధవి శరీర భాగాలను ఇంట్లోనే కాల్చిన ఆనవాళ్లను గుర్తించారు. మాధవి హెయిర్ శాంపిల్స్ కాలిన స్థితిలో దొరికాయి.

2లో




# ట్రంప్ దూకుడుపై తొలిదెబ్బ

**వాషింగ్టన్,(క్రైమ్ మిర్రర్):** అమెరికా అధ్యక్షుడిగా ఇటీవలే ప్రమాణం స్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్ నిర్ణయానికి తొలిదెబ్బ తగిలింది. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా వచ్చే పౌరసత్వ హక్కు ను ట్రంప్ రద్దు చేసిన విషయం తెలిసిందే. దీనిపై అమెరికాలో సియాటిల్ ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రద్దు ఆదేశాలను న్యాయమూర్తి అడ్డుకున్నారు. ఆ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. జనవరి 20న యూఎస్ అధ్యక్షుడిగా ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే ట్రంప్ పలు కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. పారిస్ ఒప్పందంతో పాటు డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలగడం, ప్రభుత్వ ఉద్యోగుల ఇంటి నుంచి పని విధానాన్ని రద్దు చేయడం, ప్రభుత్వ నియామకాలపై నిషేధం, క్యాపిటల్ హిల్‌పై దాడిచేసిన వారికి క్షమాభిక్ష పెట్టడం, వలస వచ్చిన వారి పిల్లలకు జన్మతః వచ్చే పౌరసత్వ రద్దు నిర్ణయం ఉన్నాయి. దీంతో ట్రంప్ నిర్ణయంపై డెమొక్రాట్‌ల నేతృత్వంలోని వాషింగ్టన్, అరిజోనా, ఇల్లినాయిస్, ఓరేగాన్ రాష్ట్రాలు కోర్టును సియాటిల్ ఫెడరల్ కోర్టును ఆశ్రయించాయి. అమెరికా రాజ్యాంగం 14వ సవరణ ప్రకారం.. పౌరసత్వ చట్టం నిబంధనలకు ట్రంప్ ఆదేశాలు వ్యతిరేకమని వాదించాయి. అమెరికాలో పుట్టిన ఎవరికైనా పౌరసత్వం లభిస్తుందని న్యాయవాదులు వాదించారు. దీంతో సియాటిల్ డిస్టిక్ట్ జడ్జ జాన్ కాఫ్నర్.. జన్మతః పౌరసత్వ రద్దు కార్యనిర్వాహక ఆదేశాలను తాత్కాలికంగా నిలుపుదల వేస్తూ తీర్పు ఇచ్చారు. ఇక పౌరసత్వ రద్దుకు సంబంధించి ఇప్పటికే 22 రాష్ట్రాలు, పలు పౌరసంఘాలు కోర్టుల్లో పలు దావాలు వేశాయి.

# జామ్‌నగర్‌లో అతిపెద్ద డేటా సెటర్ ?

**ముంబై,(క్రైమ్ మిర్రర్):** దావోస్ సదస్సులో పలు దిగ్గజ కంపెనీలో భారత్‌లో డేటా సెంటర్‌ల ఏర్పాటుకు ఒప్పందాలు చేసుకున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద డేటా సంటర్లకు ఒప్పందాలు జరిగాయి. ఇదే సమయంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను భారత్‌లో నిర్మించాలని చూస్తున్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో దీన్ని ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే ఇదో పెద్ద విప్లవాత్మక అడుగుగా భావించాలి. దీని కోసం ఎన్విడియా నుంచి అధునాతన ఏఐ చిప్‌లను కొనుగోలు చేయనుంది. ఈ డేటా సెంటర్ మూడు గిగావాట్స్ సామర్థ్యంతో ఏర్పాటు కావచ్చని అంచనాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా టెక్ దిగ్గజ సంస్థలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్.. ఏఐ సేవల కోసం డేటా సెంటర్ సామర్థ్యాలను విస్తరించాలని చూస్తున్నాయి. దీని కోసం భారీగా ఖర్చు చేస్తున్నాయి. తాజాగా ఓపెన్ ఏఐ, సాఫ్ట్ బ్యాంక్, ఒరాకిల్ సంయుక్తంగా ఓ భారీ కృత్రిమ మేధ ప్రాజెక్టుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. స్టార్‌గేట్ ప్రాజెక్ట్ కోసం 500 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టే ప్రణాళికలను కూడా ప్రకటించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని అంబానీ చూస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీని నిర్మాణ పనులు అనుకొన్నట్లే ముందుకు సాగితే ప్రస్తుతం ఈ విభాగంలో భారత్ సామర్థ్యాలు పెరుగుతాయి.

## వైకాపాలో విజయసాయి రాజకీయ కలకలం

మరో మూడేళ్ల పదవీకాలం ఉండగానే ఆయన రాజీనామా ప్రకటన చేయడం వైకాపాలో కలకలం రేపింది.'ఏ రాజకీయ పార్టీలో చేరను. వేరే పదవులు, ప్రయోజనాలు ఆశించి రాజీనామా చేయడం లేదు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగతం. ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చేయలేదు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉన్నాను. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్లిన భారతికి సదా కృతజ్ఞుడిని. జగన్‌కి మంచి జరగాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. 'పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఎ÷-లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా.. పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశా. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశా. దాదాపు తొమ్మిదేళ్ల పాటు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగు రాష్ట్రాల్లో నాకు గుర్తింపునిచ్చిన ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ప్రత్యేక ధన్యవాదాలు. తెదేపాతో రాజకీయంగా విభేదించా. చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగతంగా విభేదాలు లేవు. పవన్ కల్యాణ్‌తో చిరకాల స్నేహం ఉంది. నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన రాష్ట్ర ప్రజలు, మిత్రులు, సహచరులు, పార్టీ కార్యకర్తలకు.. ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు' అని విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

## మీర్‌పేట్ మర్డర్ కేసులో మరింత లోతుగా విచారణ

వీటికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఆ నివేదిక ఆధారంగా నేర నిరూపణ సాధ్యమని భావిస్తున్నారు. ఇన్‌ఫ్రారెడ్ టెక్నాలజీ ద్వారా ఇంట్లో రక్తపు మరకలు గుర్తించారు. నిందితుడు గురుమూర్తి పూటకో మాట చెబుతూ పొంతన లేని సమాధానాలు చెప్తుండడంతో పోలీసులు షాక్ అవుతున్నారు. తన భార్యను తానే చంపినట్లు నేరం అంగీకరించిన నిందితుడు.. ఆ తర్వాత ఆధారాలు ఏమైనా ఉన్నాయా.? అంటూ పోలీసులనే ప్రశ్నించినట్లు తెలుస్తోంది. తాను కోర్టులో తేల్చుకుంటానంటూ వారికి సవాల్ చేసినట్లు సమాచారం. అటు, ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చుట్టుపక్కల వారు కొందరు ఇళ్లకు తాళాలు వేసుకుని బంధువుల ఇళ్లకు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి ఈ నెల 15న భార్య వెంకటమాధవిని హత్య చేశాడు. వీరు రంగారెడ్డి జిల్లా మీర్ పేట్ పీఎస్ పరిధిలోని బాలాపూర్ మండలం జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. భార్యను చంపడానికి ముందే పిల్లలను పండగ సెలవులకు హైదరాబాద్‌లోనే ఉంటున్న తాతగారి ఇంటికి పంపేశాడు. సంక్రాంతి రోజున భార్యను హత్య చేసిన అనంతరం మటన్ నరికే కత్తితో మృతదేహాన్ని ముక్కలు చేశాడు. ఆ తర్వాత శరీర భాగాలను కుక్కర్ లో ఉడికించాడు. అనంతరం వాటిని రోకలితో దంచి పొడి చేశాడు. ఆ పొడిని జిల్లెలగూడ చెరువులో పడేశాడు. ఈ నెల 17న అత్తగారికి ఫోన్ చేసి భార్య కనిపించడం లేదని చెప్పాడు. కూతురు అదృశ్యంపై వారు ఈ నెల 18న పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారించిన పోలీసులు భర్త గురుమూర్తిపై అనుమానంతో తమదైన శైలిలో విచారించగా అసలు నిందితుడని తేలింది. భార్యను చంపడానికి ముందు ఓ కుక్కను చంపి ముక్కలుగా నరికి ట్రయల్ వేసినట్లు పోలీస్ విచారణలో వెల్లడైంది. అయితే, తొలుత అనుమానంతోనే భార్యను హత్య చేసినట్లు భావించిన పోలీసులకు విచారణలో మరిన్ని విషయాలు తెలిశాయి.

# తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టివిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కారిడార్ -4: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్-5: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్-6: ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-7: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-8: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్-9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని వివరించారు. మొదటి అయిదు కారిడార్ల (76.4 కిమీ) కోసం డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి




నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్‌ను నోటిఫై చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్‌లో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

# గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసిందేమి లేదు

ముందుకెళ్లడం వల్లే పెట్టుబడిదారులకు నమ్మకం కుదిరింది. తెలంగాణ పెవిలియన్ రద్దీగా మారింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకొచ్చాయి. మమ్మల్ని విమర్శించే ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. ప్రజలను మభ్యపెట్టడం.. ఆచరణ సాధ్యంకాని హామీలివ్వడమే భారాస పని. గత ప్రభుత్వ పాలనతో నెలకు రూ.ఆరున్నర వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. మంచి పనులు జరుగుతున్నప్పుడు ప్రశంసించడం నేర్చుకోండి. తాజాగా రాష్ట్రానికి రానున్న పెట్టుబడులతో 50వేల నుంచి 75 వేల ఉద్యోగాలు లభించే అవకాశముంది' అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఏ పార్టీ వాళ్ళు అని తాము చూడడం లేదని.. పెద్దవాళ్ళకి పథకాలు ఇస్తున్నామని వెల్లడించారు. పెట్టుబడి పెట్టడానికి అనేక కంపెనీలు వస్తాయని.. అందులో మేఘా కృష్ణారెడ్డి కంపెనీ ఒకటన్నారు. పెట్టబడులపై ఎప్పుడంటే అప్పుడు చర్చకు సిద్ధం అంటూ మాజీ మంత్రి కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. సీఎం దావోస్ పర్యటన తెలంగాణకు ధమాకా అన్నారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణలో ఒక చరిత్ర నెలకొందన్నారు. కాంగ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపితమైందని తెలిపారు. విదేశీ పెట్టుబడిదారులకు కాంగ్రెస్‌పై నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ జవాబుదారీతనంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉందన్నారు. రైజింగ్ 2050 నినాదం గేమ్ చెంజర్‌గా మారిందన్నారు. తనకి తాను సుపర్ స్టార్‌గా చెప్పుకునే కేటీఆర్ పదేండ్లలో ఎన్ని పెట్టుబడులు తెచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో 27 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు తెచ్చారని అన్నారు. కేసీఆర్‌కు విజన్ లేకపోవడం వల్లే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కేసీఆర్ ఫోటోను పెట్టుకుంటా.. నాకు ఇష్టమైతేనే రేవంత్ రెడ్డి ఫోటో పెడతా ' అంటూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు. గూడెం మహిపాల్ రెడ్డి మాటలను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కొంత సమస్య ఉందని.. కమిటీ వేశామని.. కమిటీ అన్ని విషయాలపై అధ్యయనం చేస్తుందని పీసీసీ చీఫ్ చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న అంశంపై కూడా కమిటీ అధ్యయనం చేస్తుందని చెప్పారు. పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గతంలో ఎమ్మెల్యేల ద్వారానే లబ్దిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పాత కొత్త ఇబ్బందులు ఉన్నాయన్నారు. అలాగే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడిన అంశాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. కమిటీ పరిశీలన తర్వాత సరైన నిర్ణయం తీసుకుంటామని పీసీసీ చీఫ్ వెల్లడించారు.

## మెగా కృష్ణారెడ్డి కోసం దావోస్ వెళ్లాలలా?

హైదరాబాద్,జనవరి 24(ఆర్ఎన్ఎ): మెగా కృష్ణారెడ్డి కంపెనీతో ఒప్పందానికి దావోస్ వెళ్ళాలా... అంటూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు. జూబ్లీహిల్స్‌లో రోడ్డుకు అటు వైపు సీఎం రేవంత్ రెడ్డి ఉంటారని.. ఇటు వైపు మెగా కృష్ణారెడ్డి ఉంటారని వివరించారు. దావోస్ టూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి దారి ఖర్చులు వృధా చేశారని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే హరీష్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకి అన్యాయం జరుగుతుంటే.. రేవంత్ సర్కార్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ నిప్పులు చెరిగారు. ఏపీని ఆపడం చేతకాకుంటే.. అఖిల పక్షాన్ని తీసుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూచించారు. ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. గురదక్షిణ చెల్లించుకొంటున్నట్లు అనుమానం కలుగుతోందని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకు పోతుంటే.. రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం వెనుక కారణం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. గోదావరి నీళ్లను పెన్నాకు తీసుకెళ్లేందుకు ఏపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరి నీళ్లను ఏపీకి తీసుకెళ్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది..? బనకచర్ల ఆపాలని ఏపీకి కనీసం లేఖ కూడా రాయలేదు సీఎం రేవంత్ రెడ్డి. నాలుగు ప్రాజెక్టులకు నీళ్ల కేటాయింపులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టులకు అనుమతుల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బనకచర్లకు నిధుల కోసం చంద్రబాబు కేంద్రానికి లేఖలు రాశారు. చంద్రబాబు లేఖపై కేంద్రంలో దస్త్రం కదులుతోంది.

## కూకట్‌పల్లి ప్లాట్ల వేలంలో భారీగా ధర

ఇదిలావుంటే కేపీహెచ్‌బీ పరిధిలోని ఖాళీ ప్లాట్ల వేలం పాట వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. కేపీహెచ్‌బీ ఫేజ్-15 కాలనీ వాసులు దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. 54.29 ఎకరాల స్థలంలో లేఅవుట్ ఉందని.. అందులో 10శాతం గ్రీనరీ కోసం వదిలేయాలి కదా అని వాదనల సందర్భంగా కోర్టు ప్రశ్నించింది. గ్రీనరీ కోసం కేటాయించిన స్థలాన్ని కూడా ప్లాట్లుగా విక్రయిస్తున్నారా? అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. 10 శాతం ఖాళీ స్థలాన్ని ఇప్పటికే జీహెచ్ఎంసీకి అప్పగించామని ఏజీ కోర్టుకు తెలిపారు. కేపీహెచ్‌బీ.. ఆసియాలోనే అతిపెద్దది, పాత లేఅవుట్ కదా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. లేఅవుట్‌లో అక్కడక్కడా మిగిలిన ప్లాట్లను మాత్రమే వేలం వేస్తున్నట్లు ఏజీ తెలిపారు. అయితే, కేవలం 30 గజాల స్థలాన్ని ఎందుకు వేలం వేస్తున్నారని.. అది వ్యాపార అవసరాలకే ఉపయోగపడుతుంది కదా అని ఏజీని ప్రశ్నించింది. లేఅవుట్‌లో గ్రీనరీ కోసం కేటాయించిన 10శాతం భూమి వివరాలు ఇవ్వాలని ఏజీని ఆదేశించింది.

## దిల్‌రాజు ఇంట్లో ముగిసిన ఐటి సోదాలు

దిల్ రాజు ప్రొడక్షన్స్ కార్యాలయాల్లోనూ సోదాలు నిర్వహిస్తున్నారు. రెండేళ్లుగా నిర్మించిన చిత్రాల వ్యయం, ఆదాయాలపై ఆరా తీస్తున్నారు. నాలుగు రోజుల పాటు జరిగిన ఐటీ సోదాల్లో కీలక అంశాలను గుర్తించారు. వచ్చిన లాభాలకు కట్టిన ట్యాక్స్‌కు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. అలాగే సంక్రాంతికి వచ్చిన సినిమాల కలెక్షన్లపై ఐటీ అధికారులు ఫోకస్ పెట్టారు. దిల్‌రాజు ఇంట్లో కీలక పత్రాలను ఐటీ అధికారులు సీజ్ చేశారు. దిల్‌రాజు కార్యాలయంలో కూడా ముఖ్యమైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం లీగల్ ఫార్మల్టీస్‌ను ఐటీ పూర్తి చేస్తోంది. దిల్ రాజ్ ఇళ్లు, కార్యాలయంతో పాటు కూతురు హన్సితా రెడ్డి ఇంట్లో సీజ్ అయిన పత్రాలను అధికారులు వెరిఫై చేస్తున్నారు. అలాగే టాలీవుడ్‌కు చెందిన పలువురు సినీ నిర్మాతల ఇళ్లు, కార్యాలయాల్లో వరుసగా నాలుగు రోజుల పాటు ఐటీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. సోదాల్లో భాగంగా కీలక అంశాలను గుర్తించింది ఐటీ. భారీగా నిధులు తరలించినట్లు అధికారులు ఓ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. కీలక డాక్యుమెంట్లను సీజ్ చేసింది. గత రెండేళ్లుగా దిల్‌రాజు బ్యానర్‌లో నిర్మించిన సినిమాలకు సంబంధించి కొంత సమాచారాన్ని ఐటీ అధికారులు రాబట్టారు. పెట్టిన పెట్టుబడికి, వచ్చిన ఆదాయానికి భారీ వ్యత్యాసాలు ఉండటం.. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు కూడా పెద్ద మొత్తంలో వ్యత్యాసాన్ని గుర్తించింది ఐటీ. ఈ క్రమంలో టాలీవుడ్ ఇండస్ట్రీపై ఐటీ శాఖ విరుచుకుపడినట్లు తెలుస్తోంది. పుష్ప 2 సినిమాకు సంబంధించిన నిర్మాతల ఇళ్లలో కూడా దాదాపు మూడు రోజుల పాటు సోదాలు నిర్వహించారు.రూ.1800 కోట్ల ఆదాయం వచ్చినప్పటికీ పన్నుల చెల్లింపులు తక్కువగా ఉన్నట్లు ఐటీ నిర్ధారించింది. నాలుగు రోజులుగా 18 ప్రదేశాల్లో 55 మంది బృందాలుగా ఏర్పడి సోదాలు నిర్వహించారు.

# దేశవ్యాప్తంగా పేదలకు కోటి ఇండ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి శంకుస్థాపనలు చేశారు. కరీంనగర్ లో 24 గంటల తాగునీరు, మల్టీ పర్పస్ పార్క్‌ను కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభలో కేంద్రమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండిసంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో తనకు ఎలాంటి విభేధాలు లేవని అన్నారు. గంగుల కమలాకర్‌తోనే కొద్దిగా గ్యాప్ ఉందని త్వరలో అదికూడా సెట్ అయిపోతుందన్నారు. కరీంనగర్‌ను అభివృద్ధి చేయడమే తనకు తెలుసన్నారు. జిల్లా అభివృద్ధి కోసం రాజకీయాలలకు అతీతంగా కలిసి పనిచేయాలని కోరుతున్నామన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నానన్నారు. కరీంనగర్‌లో నాలుగు వేల ఇండ్లకు నిరంతరాయంగా 24 గంటల పాటు నీళ్లు సరఫరాల అవుతాయన్నారు. పేదరికం నుంచి హర్యానా సీఎంగా, కేంద్రమంత్రిగా ఎదిగిన మనోహర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం ఎంతో గర్వకారణమన్నారు. కరీంనగర్‌లో డంప్ యార్డ్‌తో ప్రజలు అల్లాడిపోతున్నారని.. డంపింగ్ యార్డు సమస్య నుంచి కరీంనగర్ ప్రజలకు విముక్తి కల్పిస్తామన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే కొట్లాడి సాధించినట్లు తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాదం స్కీంలో చేరుస్తున్నామని తెలిపారు. అలాగే కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్‌లో చేరుస్తామన్నారు. సిరిసిల్ల, వంగర ప్రాంతాల్లో నవోదయ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రిని కూడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్లలో తెలంగాణకు 12 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, రోడ్ల కోసమే లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామని బండి సంజయ్ వెల్లడించారు.

## ప్రసిద్ధి ఆలయాలను సందర్శిస్తున్న ప్రియాంక చోప్రా

**దోమకొండ గడికోట మహాదేవుడి ఆలయాన్ని సందర్శించిన ప్రియాంక**

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** బాలీవుడ్ స్టార్ నటి, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రసిద్ధ ఆలయాలను సందర్శిస్తున్నారు. మొన్నటికి మొన్న చిలుకూరు బాలాజీ టెంపుల్‌ను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా తెలంగాణ రాష్ట్రంలోని మరో ఆలయాన్ని పీసీ సందర్శించారు. కామారెడ్డి జిల్లాలోని దోమకొండ గడికోట మహాదేవుడి ఆలయాన్ని ప్రియాంక శుక్రవారం సందర్శించారు. హైదరాబాద్ నుంచి ఇవాళ ఉదయం కారులో బయల్దేరి దోమకొండ చేరుకున్నారు. అక్కడ గడికోటలో కొలువుదీరిన ప్రసిద్ధ మహాదేవుని ఆలయానికి వెళ్లారు. ఆలయంలోని సోమసూత్ర శివలింగానికి పీసీ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వీడియోని పీసీ తన ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేసింది. పొగమంచుకు సంబంధించిన వీడియోను కూడా పంచుకుంది. ప్రస్తుతం ఈ వీడియోలు వైరల్ అవుతున్నాయి. పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని తెలిసిందే. ప్రస్తుతం ఈ బ్యూటీ ఎస్ఎస్ఎంబీ 29తో మళ్లీ సిల్వర్ స్క్రీన్‌పై మెరిసేందుకు రెడీ అవుతుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో ప్రియాంకా చోప్రా టొరంటో నుంచి హైదరాబాద్‌లో ల్యాండైంది. దీనికికారణం మహేశ్ బాబు చేయబోతున్న కొత్త సినిమానేనట. ప్రియాంకా చోప్రా.. ఆర్ఆర్ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 అనౌన్స్‌మెంట్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిందని నెట్టింట కథనాలు రౌండప్ చేస్తున్నాయి. ఇదే నిజమైతే ఐదేళ్ల తర్వాత ప్రియాంకా చోప్రా చేయబోతున్న భారతీయ సినిమా ఎస్ఎస్ఎంబీ 29 కానుంది. అయితే, దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.



## రజాకార్ మూవీని తప్పకుండా చూడాలి

**తెలంగాణ కథను వీక్షించాలన్న మంత్రి బండి**

**కరీంనగర్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సాయిధ పోరాటంలో అమరులైన యోధుల కథతో తెరకెక్కిన చిత్రం రజాకార్. అప్పటి రజాకర్ల దురాగతాలను అణచివేసి హైదరాబాద్‌ను ఇండియాలో విలీనం చేసేందుకు పటేల్ చేసిన ప్రయత్నాలను ఈ మూవీలో చూపించారు. గతేడాది మార్చి 15న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా పర్వాలేదనిపించింది. అదే సమయంలో ఈ సినిమా ఎన్నో వివాదాలు ఎదుర్కొంది. కొన్ని రాజకీయ పార్టీలు రజకార్ సినిమాకు అనుకూలంగా మాట్లాడితే మరికొన్నిపొలిటికల్ పార్టీలు ఈ మూవీపై మండిపడ్డాయి. ఇలా ఎన్నో వివాదాలు ఎదుర్కొన్న రజకార్ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. థియేటర్లలో విడుదలైన సుమారు 9 నెలల తర్వాత ఈ మూవీ ఓటీటీలోకి రావడం విశేషం. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహా లో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ఈ నేపథ్యంలో రజాకార్ సినిమాపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. అందరూ తప్పకుండా ఈ సినిమాను చూడాలని కోరారు. 'కాలం దాచిన తెలంగాణ విముక్తి పోరాటాన్ని, మన తెలంగాణ పోరాట యోధుల చరిత్రను అత్యద్భుతంగా తెరకెక్కించిన సినిమా ఇది.రజాకార్ల దురాగతాలను ఎదురించడానికి ప్రజలే సాయుధులై కదన రంగం లో దిగిన యదార్థ కథ ఇది. చరిత్ర పుటల్లో దాగిన ఈ నెత్తురు జీవితాలను కళ్ళకు కట్టినట్లు చూపిన సినిమా రజాకార్. నిజాం హయాంలో జరిగిన మారణ హోమాన్ని, హిందువులపై జరిగిన దౌర్జన్యాలను, బలవంతపు మత మార్పిడులను అడ్డుకునేందుకు ప్రజలే సాయుధులై ఎలా పోరాటం చేశారో ఈ రజాకార్ సినిమాలో చూపించారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరానికి అందించాలనే ఉద్దేశంతో అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి, ఆర్థిక నష్టాలు ఎదురైనా భయపడకుండా గూడూరు నారాయణ రెడ్డి గారు నిర్మించిన గొప్ప సినిమా రజాకార్ సినిమా శుక్రవారం ఆహా లో ప్రసారమవుతోంది. ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడాలని కోరుతున్నా. ముఖ్యంగా ప్రతీ హిందువు తప్పకుండా ఈ మూవీ చూడాలని కోరుతున్నా' అని బండి సంజయ్ చెప్పుకొచ్చారు.

## లోన్‌యాప్‌ల వలలో యువత పడవద్దు

**అప్రమత్తంగా ఉండాలన్న పోలీసులు**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** లోన్ యాప్‌ల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు(సూచించారు. లోన్ యాప్‌లో రుణాలు తీసుకొని వారి నుంచి వచ్చే వత్తిడితో డబ్బులు తిరిగి చెల్లించే పరిస్థితి లేక ఆత్మహత్య చేసుకున్న బాలానగర్ వినాయకనగర్‌కు చెందిన తరుణ్‌రెడ్డి కేసుపై విచారణ చేస్తున్నామని అన్నారు. ఈ ఘటనతో మేల్కొని ప్రజలు లోన్ యాప్‌లను ఆశ్రయించొద్దని హెచ్చరించారు. ప్రస్తుతంలో లెక్కకు మించిన కొన్ని సంస్థలు రుణాలు ఇస్తామ ని ఫోన్లు చేస్తూ ఆశచూపిస్తున్నారని, వారి ఉచ్చులో చిక్కుకున్నాక డబ్బులు ఇచ్చినట్టే ఇచ్చి పూర్తి డేటాను సంపాదించి రుణం ఇచ్చిన వారికి నరకం చూపిస్తున్నారని వివరించారు. ఫోన్లలో మనకు తెలియకుండా కొన్ని మెస్సేజ్‌లు, యాప్‌లు వస్తున్నాయని, వాటిని ఓపెన్ చేసిన మొత్తం డేటాను హ్యాక్ చేస్తున్నారని తెలిపారు. పిల్లలకు ఆండ్రాయిడ్ ఫోన్లు కొనిస్తే తప్పులేదు.. కానీ వారు ఏం చేస్తున్నారు.. ఫోన్‌లో ఏం చూస్తున్నారు.. సోషల్ మీడియాలో వచ్చే పోస్టింగ్‌లు, యాప్‌లపై తల్లీ తండ్రులు నిఘా పెట్టాలన్నారు. యాప్‌ల ద్వార డబ్బు పోయి న, హాకర్ల నుంచి లోన్ యాప్ నిర్వాహకుల నుంచి ఒత్తిళ్లు బెదిరింపులు వస్తే వెంటనే తమను ఆశ్రయించాలని సూచించారు.

# ముగిసిన సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగిసింది. రాష్ట్రంలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా సాగిన ఆయన పర్యటన విజయవంతమైంది. దుబాయ్ మీదుగా శుక్రవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు, నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సింగపూర్, దావోస్ పర్యటనలను విజయవంతం చేసి రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చారంటూ ప్రశంసించారు. కాగా, దావోస్‌లో వివిధ సంస్థలతో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులపై తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. తాజా ఒప్పందాలతో సరికొత్త రికార్డు సృష్టించగా.. దాదాపుగా 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. మొత్తం 20 సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బృందం భారీగా పెట్టుబడులు సమీకరించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా సరికొత్త రికార్డులు నెలకొల్పింది. మొత్తం రూ.1,78,950 కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు సాగగా.. గతంతో పోలిస్తే ఈసారి మూడింతలకు మించి ఇన్వెస్ట్‌మెంట్స్ సమీకరించింది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది.

వీటితో పాటు ఇన్ఫోసిస్, విప్రో వంటి ప్రముఖ సంస్థలు తమ ప్రాంగణాలను పెద్దఎత్తున విస్తరించనున్నట్లు ప్రకటించాయి. ఎక్లాట్ హెల్త్ కేర్ సొల్యూషన్స్ నూతన ప్రాంగణాన్ని నెలకొల్పనుండగా.. సుహానా మసాలా, ఎకో ఫ్యాక్టరీ ఫౌండేషన్ సంయుక్తంగా ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఆయా సంస్థల ద్వారా రాష్ట్రంలో 25,800 ఉద్యోగాలు రానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కాగా.. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. అన్ని రంగాలకు అనుకూలమైన వాతావరణమున్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ పెట్టుబడుల గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది.

- ప్రముఖ సంస్థల పెట్టుబడుల వివరాలివే..
- అమెజాన్ వెబ్ సర్వీసెస్ - రూ.60 వేల కోట్లు
- మేఘా ఇంజినీరింగ్ సంస్థ - రూ.15 వేల కోట్లు
- హెచ్‌సీఎల్ సంస్థ - రూ.10 వేల కోట్లు
- జేఎస్‌డబ్ల్యూ - రూ.800 కోట్లు, విప్రో - రూ.750 కోట్లు
- రూ.500 కోట్లతో స్కైరూట్ ఏరో స్పేస్ తయారీ, పరీక్షా కేంద్రం
- టిల్మాన్ గ్లోబల్ హెూల్డింగ్స్ రూ.15 వేల కోట్ల ప్రాజెక్టులకు ఒప్పందం.
- రూ.5 వేల కోట్ల పెట్టుబడికి అమెరికా సంస్థ ఉర్స్ క్లస్టర్స్ ఒప్పందం.
- రూ.7 వేల కోట్ల పెట్టుబడికి మైత్రా గ్రూప్ ఎంవోయూ.
- అక్షత్ గ్రీన్ టెక్ - రూ.7 వేల కోట్లు
- బ్లాక్ స్టోన్ - రూ.4,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి.

## మంత్రి ఉత్తమ్‌కుమార్ కాన్వాయ్‌కు ప్రమాదం



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ కాన్వాయ్‌కు శుక్రవారం ప్రమాదం జరిగింది. హుజూర్‌నగర్ నుంచి జాన్‌పహాడ్ ఉర్సు ఉత్సవాలకు వెళ్తుండగా.. సూర్యాపేట మండల కేంద్రమైన గరిడేపల్లిలో కాన్వాయ్‌ని ఒక్కసారిగా ఆపడంతో వెనక నుంచి వస్తున్న వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. 8 కార్ల ముందు భాగాలు ధ్వంసమయ్యాయి. మంత్రి ఉత్తమ్‌కు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో భద్రతా సిబ్బంది, నేతలు, కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో కొంతసేపు ఆందోళన నెలకొంది.



## అమ్మాయిలకు సాధికారత ఇవ్వండి : కేటీఆర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అమ్మాయిలకు శుభాకాంక్షలు తెలుపుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. అమ్మాయిలకు సాధికారత ఇవ్వండి.. ప్రపంచాన్ని మార్చండి అని కేటీఆర్ పేర్కొన్నారు. ధైర్యవంతులైన, తెలివైన అమ్మాయిలు.. మీరే భవిష్యత్.. ప్రకాశిస్తూ, కష్టపడుతూ, ప్రపంచాన్ని మారుస్తూ ఉండండి అని కేటీఆర్ సూచించారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ సందర్భంగా, మీ అందరితో ఒక రహస్యాన్ని పంచుకుంటాను.. ఈ ప్రపంచంలో అత్యుత్తమ వ్యక్తులు ఎవరైనా ఉన్నారంటే.. పెద్ద కలలు కలిగిన చిన్నారులు మీరే అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రపంచాన్ని పాలించండి.. ఎవరూ ఆపేందుకు ప్రయత్నించినా విశ్రమించకండి.. మీరు కచ్చితంగా ఈ ప్రపంచాన్ని మరింత మెరుగ్గా, అద్భుతమైన ప్రదేశంగా మార్చుతారు అని కేటీఆర్ కొనియాడారు.

## గ్రామ సభలల్లో భయపడుతున్న అధికారులు

**ఎక్కడా చూసినా నిరసన సెగలు : హరీశ్‌రావు**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గ్రామ సభలు అంటేనే అధికారులు భయపడుతున్నారని, ఎక్కడ చూసినా ప్రజలు తిరగబడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గ్రామ సభలు రణసభలుగా మారాయంటేనే.. కాంగ్రెస్ సర్కార్ ఫెయిల్యూర్‌కు నిదర్శనం అని హరీశ్‌రావు చెప్పారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామసభలో మాజీ సర్పంచ్ నాగరాజు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం బాధాకరం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు లేదని ములుగు జిల్లా బుట్టాయిగూడెంలో కుమ్మరి నాగయ్య అనే దళిత రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడటం మనస్సు కలిచివేసింది. గ్రామ సభల్లో జరుగుతున్న ఇలాంటి వరుస ఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. తన చావుతోనైనా అర్హులైన పేదలకు పథకాలు ఇవ్వాలని అధికారులకు చెబుతూ పురుగుల మందు తాగి, ఆసుపత్రి పాలైన ఆ రైతన్న దుస్థితికి ప్రభుత్వమే కారణం అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే యావతో, ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరపకుండా, జాబితాను విడుదల చేయడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. దీంతో పాటు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలు అంటూ బాహాటంగా ప్రకటించడంతో గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పట్ల ప్రజల్లో ఆందళన మొదలైంది. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ఈనెల 26వ తేదీన ప్రారంభిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ, మరోవైపు గ్రామ సభల్లో విడుదల చేసిన జాబితా ఫైనల్ కాదని సాక్షాత్తూ ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి చెప్పడం హాస్యాస్పదం.

# యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలి : మాజీ ఎంపీ వినోద్‌కుమార్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కొత్త నిబంధనలపై అనేక రాష్ట్రాలు నిరసన తెలుపుతున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో కూడా యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం వినోద్ కుమార్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు అసెంబ్లీ యూజీసీ నిబంధనలకు వ్యతిరేకంగా తీర్మానం చేసి పంపింది. ఫెడరల్ స్ఫూర్తిని మంట గలుపుతున్నారని తమిళనాడు సీఎం స్టాలిన్ కేంద్రప్రభుత్వంపై మండిపడ్డారు. కేరళ సీఎం కూడా యూజీసీ ప్రతిపాదనలను వ్యతిరేకించారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైనప్పటికీ జేడీయూకి చెందిన బీహార్ సీఎం నితీష్ కుమార్ కూడా యూజీసీ ప్రతిపాదనలు వ్యతిరేకించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంకా స్పందించలేదు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సీఎం అయినప్పటికీ యూజీసీ ముసాయిదాపై స్పందించడం లేదు.



యూజీసీ ముసాయిదా రాష్ట్రాల హక్కులను హరించే విధంగా ఉన్నాయి. తక్షణమే కొత్త ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. వీసీలను నియమించే అధికారం గవర్నర్‌కు కట్టబెట్టడం అప్రజాస్వామికం. డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాలి.. వీసీలను మాత్రం కేంద్రం నియమిస్తుందా..? ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం అని వినోద్ కుమార్ స్పష్టం చేశారు. ప్రొఫెసర్ల నియామకానికి ఉన్న నిబంధనలు మార్చే ప్రయత్నాన్ని కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. తమకిష్టమైన వారిని బోధనానుభవం లేకున్నా కేంద్రం నియమించే అధికారం కొత్త నిబంధనలతో కలుగుతుంది. దీన్ని కూడా వ్యతిరేకిస్తున్నాం. త్వరలో కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్‌ను కలిసి యూజీసీ ముసాయిదాపై బీఆర్ఎస్ అభ్యంతరాలను తెలియజేస్తాం. తెలంగాణలో జాతీయ రహదారులకు సంబంధించి నితిన్ గడ్కరీని కలిసి వినతి పత్రం ఇస్తాం. సిద్ధిపేట, సిరిసిల్ల, వేములవాడలో పెండింగ్ జాతీయ రహదారులపై చర్చిస్తామని వినోద్ కుమార్ తెలిపారు.

తెలంగాణ అసెంబ్లీలో యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభిప్రాయాలను యూజీసీ చైర్మన్ జగదీశ్ కుమార్‌కు ఈ రోజే పంపామని మాజీ ఎంపీ తెలిపారు.

## కూకట్‌పల్లి ప్లాట్ల వేలంలో భారీగా ధర

ఇదిలావుంటే కేపీహెచ్‌బీ పరిధిలోని ఖాళీ ప్లాట్ల వేలం పాట వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. కేపీహెచ్‌బీ ఫేజ్-15 కాలనీ వాసులు దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. 54.29 ఎకరాల స్థలంలో లేఅవుట్ ఉందని.. అందులో 10శాతం గ్రీనరీ కోసం వదిలేయాలి కదా అని వాదనల సందర్భంగా కోర్టు ప్రశ్నించింది. గ్రీనరీ కోసం కేటాయించిన స్థలాన్ని కూడా ప్లాట్లుగా విక్రయిస్తున్నారా? అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. 10 శాతం ఖాళీ స్థలాన్ని ఇప్పటికే జీహెచ్ఎంసీకి అప్పగించామని ఏజీ కోర్టుకు తెలిపారు. కేపీహెచ్‌బీ.. ఆసియాలోనే అతిపెద్దది, పాత లేఅవుట్ కదా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. లేఅవుట్‌లో అక్కడక్కడా మిగిలిన ప్లాట్లను మాత్రమే వేలం వేస్తున్నట్లు ఏజీ తెలిపారు. అయితే, కేవలం 30 గజాల స్థలాన్ని ఎందుకు వేలం వేస్తున్నారని.. అది వ్యాపార అవసరాలకే ఉపయోగపడుతుంది కదా అని ఏజీని ప్రశ్నించింది. లేఅవుట్‌లో గ్రీనరీ కోసం కేటాయించిన 10శాతం భూమి వివరాలు ఇవ్వాలని ఏజీని ఆదేశించింది. తుది కేటాయింపులు చేయకూడదనే షరతుతో వేలంపాట కొనసాగించవచ్చని కోర్టు తెలిపింది. పిటిషన్‌పై తదుపరి విచారణను ధర్మాసనం వచ్చే గురువారానికి వాయిదా వేసింది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ భూముల వేలం వివాదాస్పదంగా మారింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కేపీహెచ్‌బీ భూములు వేలం కొనసాగుతోంది. రోడ్డు విస్తరణలో కోల్పోయే ప్లాట్లను ప్రజలకు అమ్మి మోసం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మరికొన్ని రోజుల్లో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్ మరోమారు సిద్దంగా ఉన్నారు. ఎప్పటిలాగే ఈ సారి బడ్జెట్ సమావేశాలు ఉంటాయా లేక మరేమైనా అద్భుతాలు ఉంటాయా అన్నది ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఇన్‌కమ్ ట్యాక్స్, జిఎస్టీ, నిరుద్యోగం, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల వంటివి దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ఈ క్రమలంఓ అధికార, విపక్షాలు బాధ్యతగా ముందుకు సాగాల్సిన సమయమిది. పార్లమెంట్ అనగానే విమర్శలు, ప్రతి విమర్శలతో కాలయాపన చేయడం, వాకౌట్లు చేయడం, ఆందోళనలకు దిగడం సరికాదు. మారుతున్న కాలానుగుణంగా ప్రజల అవసరాల మేరకు ప్రతిపక్షాలు ఆయా అంశాలపై చర్చలు జరిగి ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టే ప్రయత్నాలు చేయాలి. పార్లమెంటులో ఒకకో సమస్యపై చర్చకు ఒక్కో విధానం ఉంది. అంతేతప్ప తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా విపక్షం వ్యవహరించరాదు. ఇక అధికార పక్షం కూడా తామంతా గత పదేళ్లుగా బ్రహ్మాండంగా పనిచేశామని, భారత్‌ను ఉద్దరించామన్న చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అందుకే బడ్జెట్‌లో విస్తృత చర్చ జరగాలి. అలాగే సామాన్యులు బతకడమెలా అన్నది బుకాయించడం కుదరదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గుర్తించాలి. అధికారులు వేసే లెక్కలకు తలూపడం కాకుండా క్షేత్రస్థాయి సమస్యలను చర్చించినప్పుడే వికసిత భారత్ సాధ్యం కాగలదు. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల నుంచి లక్షా 70వేల



# బడ్జెట్ ప్రజల ఆకాంక్షలు అందుకునేనా ?

ధోరణి నుంచి బయటపడాలి. ప్రజలు ఏం కోనుకుంటున్నారో గుర్తించాలి. అంతర్గత చర్చలకు అవకాశం ఇవ్వాలి. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతున్నా..ప్రజల్లో మాత్రం వికసిత జీవితాలు కనిపించడం లేదు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ది అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం బలంగా ఉంది. పేదల అభివృద్ది అటేనే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే పేదలు బాగుపడాలి. కానీ పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. మధ్యతరగతి ప్రజలు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ది చెందిందో చర్చించాలి. ధరల పెరుగుదలను చూస్తుంటే ప్రబుత్వాలు ఎంత అధ్వాన్నంగా పాలన చేస్తున్నాయో గమనించాలి. నిత్యాసవర ధరలు, ఔషధాల ధరలు అడ్డదిడ్డంగా పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పడం కన్నా, గ్రామాలకు వెళ్లి నిరూపించాలి. ఎంపిలు దూడా బసవన్నల్లాగా తలూపకుండా సమస్యల పై చర్చించాలి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, సకాలంలో రుణాలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం పాలకులు ఆలోచించినప్పుడే దేశ ఆర్థికవృద్ది సాధ్యం కాగలదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగి నప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించ బోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొంటూ..

రాజకీయ పబ్బం గడుపుతున్నారు. విజన్ డాక్యుమెంట్ల పేరుతో ఇంకెంతోకాలం వంచించలేదు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్న వారు అందుకు తగ్గట్లుగా ప్రణాళికలు సిద్దంచేయాలి. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ది జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు.

పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ మోతలను సంస్కరించాలను కోవడం లేదు. ఆదాయపన్నును పరిశీలించడం లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో చర్చించాలి. కేవలం లెక్కలు చెప్పి కోట్ల వరకు చూసి మురిసిపోతున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించినా, జిఎస్టీ లాంటి పన్నులు మోత మోగిస్తున్న తీరు ప్రజల దివాళాను సూచిస్తోంది. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో జీవిస్తున్నారు. మంచి రోజులు వస్తాయన్న నమ్మకంతో బతుకుతున్నారు. అలాంటి వారికి బడ్జెట్ స్వాంతన కావాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావాలి. బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఇవన్నీ కూడా బడ్జెట్ పద్దుల్లో చర్చించాల్సి ఉంది. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. అప్పుడే సామాన్యులకు అండగా ప్రభుత్వం ఉందన్న నమ్మకం కలుగుతుంది.

ఎడిటోరియల్



## అమృతత్వాన్ని సంతరించుకున్న జీవనదులు

దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రవహిస్తున్న ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించు కుంటాయి. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. ఈ నదుల్లో స్నానం చేస్తే పుణ్యం లభిస్తుందని పురణాలు చెబుతున్నాయి. మన పూర్వీకులు కూడా ఇదే చెప్పేవారు. అందుకే నదుల్లో ఆయా సమయాల్లో పుణ్యస్నానాలు చేస్తుంటారు. ఇప్పుడు కుంభమేళాలో కూడా నదీస్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతున్నారు. మహా కుంభమేళాకు సంబంధించిన రాత్రిపూట దృశ్యాలు అద్భుతంగా సాక్షాత్కరిస్తున్నాయి. రాత్రివేళల్లో మహాకుంభ మేళా దీపకాంతులతో అందంగా ముస్తాభైన నవ వధువులా కనిపిస్తోంది. మహా కుంభమేళా..ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక..ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో వేదికగా జరుగుతోంది. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు కోట్లాది మంది తరలివస్తున్నారు. జనవరి 13 ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకూ దాదాపు నలభై అయిదు రోజులపాటు జరుగుతుంది. గంగమ్మతల్లిని మనసారా పూజించడం ఈ వేడుక అసలైన పరమార్థంగా పండితులు చెబుతుంటారు. క్షీరసాగర మథనం సమయంలో ఆ సాగరంలోంచి అమృతభాండం ఉద్భవించింది. ఆ పాత్రకోసం దేవతలు-రాక్షసులు పోరాటం సాగిస్తున్నప్పుడు అందులోంచి నాలుగు అమృతపు చుక్కలు భూలోకంలోని నాలుగు నదుల్లో పడ్డాయట. దాంతో ఆ నాలుగు నదులూ అత్యంత పవిత్రతను సంతరించుకున్నాయని పురాణాలు చెబుతున్నాయి. హరిద్వార్‌లోని గంగ, ఉజ్జయినిలోని శిప్రా, నాసిక్‌లోని గోదావరి, ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో అమృత చుక్కలు పడ్డాయని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతారు. ఈ కారణంగా ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించుకున్నాయని చెబుతుంటారు. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. అందుకే అప్పుడు ఈ నదుల్లో స్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతుంటారు. ఆ ప్రత్యేక సమయాన్ని బృహస్పతీ సూర్యచంద్రుల కదలికల్ని బట్టి నిర్ణయిస్తారు. వీటి ఆధారంగానే కుంభమేళాను రెండు రకాలుగా జరుపుతారు. అవే అర్ధ కుంభమేళా, మహాకుంభమేళా. అర్ధ కుంభమేళాని ఆరేళ్లకోసారి చేస్తారు. మహా కుంభమేళా పన్నెండేళ్లకోసారి వస్తుంది. ఈ పన్నెండేళ్లకోసారి వచ్చే మహా కుంభమేళాను మాత్రం దేవతల గురువైన బృహస్పతి కదలికల్ని బట్టి నిర్ణయిస్తారు. బృహస్పతి తన రాశి చక్రాన్ని పూర్తి చేయడానికి 12 సంవత్సరాలు పడుతుంది. గనుక ఆ సమయాన్ని ఆధారంగా చేసుకునే తేదీలను ప్రకటిస్తారు. ఇప్పుడు జరుగుతోంది మహా కుంభమేళానే. మహా కుంభమేళాలో పాల్గొనేందుకు దేశం నుండి మాత్రమే కాకుండా విదేశాల నుండి కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. ఈ క్రమంలోనే మహా కుంభమేళాకు సంబంధించిన రాత్రిపూట దృశ్యాలు ఇంటర్‌నెట్‌లో వైరల్ అవుతున్నాయి. రాత్రివేళ మహాకుంభం మేళా ఏర్పాట్లు చూసేందుకు తరలివస్తున్నారు. ఈరాత్రిపూట ఆకాశం నుండి తీసిన మహా కుంభమేళ ఫోటోలు నిజంగా హృదయాన్ని హత్తుకునేలా ఉన్నాయి. ఆ దృశ్యం ఎంత అందంగా, మనోహరంగా ఉందో మాటల్లో చెప్పలేం. కళ్లతో చూడాల్సిందే..మహాకుంభమేళా ఏర్పాట్లు పగటిపూట మాత్రమే కాదు.. రాత్రిపూట కూడా ప్రజల్లో ప్రత్యేక ఆకర్షణగా మిగిలిపోతుందనే చెప్పాలి. 'హర్ హర్ గంగే' అనే నామం జపిస్తూ ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఇకపోతే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు ప్రముఖులు ప్రయాగ్‌రాజ్‌కు రానున్నారని, దీనితో పాటు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కూడా ఇక్కడే జరగనుందని యూపీ సీఎం యోగి వివరాలు వెల్లడించారు. అలాగే, జనవరి 26 గణతంత్ర దినోత్సవం, మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా ..ప్రముఖుల రాక పెరుగనుంది. ఈ మేరకు ఫిబ్రవరి 5న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహాకుంభమేళాని సందర్శించే అవకాశం ఉందని సమాచారం. జనవరి 27న జరిగే మహా కుంభమేళలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరుకానున్నట్టు తెలిసింది. ఫిబ్రవరి 10న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాగ్‌రాజ్‌ని సందర్శిస్తారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా నగరంలో నిర్వహించే పలు ప్రధాన కార్యక్రమాలకు హాజరు కానున్నట్టు తెలిసింది. ఫిబ్రవరి 1న జరిగే కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ కూడా పాల్గొంటారని భావిస్తున్నారు. జనవరి 27న హోంమంత్రి అమిత్ షా తన షెడ్యూల్ ప్రకారం మహాకుంభ్‌లో పాల్గొంటారు. ఆయన సంగమంలో పవిత్ర స్నానం చేయనున్నారు. గంగపూజ నిర్వహించి అధికారులతో సమావేశం కానున్నారని తెలిసింది. ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం, మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా మహాకుంభమేళాకు జనం మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్ రాజ్ ప్రాంతంలో జనసమూహ నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యవస్థను మరింత మెరుగుపరచడపై సీఎం అధికారులకు మార్గనిర్దేశర చేశారు.

(ఆధ్యాత్మిక చింతన)

## ఇంటికలను దెబ్బతీస్తున్న ప్రభుత్వాలు

**జిఎస్టీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల మోతతో కుదేలు**

**ధరల ప్రభావంతో అమాంతంగా పెరుగుదల**

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఊరూవాడా ప్రచారం జోరుగా సాగుతోంది. ఏడాదైనా దీనికి సంబంధించి పక్కా కార్యాచరణ జరగేలదు. గ్రామాల్లోమాత్రం కాంగ్రెస్ నేతలు ఊదరగొడుతున్నారు. పేదలు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇలా ఎంతమందికి ఇందరమ్మ ఇళ్లు కట్టిస్తారు. మిగతా పేదవారి పరిస్తితి ఏంటన్నది పాలకులు ఆలోచించడం లేదు. ప్రజలపై రకరకాల పన్నులతో పీల్చి పిప్పి చేస్తున్నారు. ఒకప్పుడు మధ్యతరగతి వారు సునాయాసంగా ఓ ఫ్లాట్ కొనుక్కోగలిగేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ది అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది నుంచి 12 లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. తెలంగాణలో రుణం తీసుకుంటే..అదనంగా ప్రభుత్వానికి మరో 50వేలు అప్పనంగా చెల్లించాల్సి వస్తోంది. గత కెసిఆర్ ప్రభుత్వం పెట్టిన భిక్ష ఇది. ఇలాంటి అడ్డగోలు విధానాలను ప్రభుత్వాలు సమీక్షించాలి. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందని అంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ద అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. రుణాలు పొందేవారిపై వడ్డీల భారం పెరుగుతోంది. జిఎస్టీ వల్ల మరింత భారం పడుతోంది.

టిడిపి ప్రయత్నాలు ఫలించేనా ?

అమరావతి,జనవరి23(ఆర్‌ఎన్‌ఎ): ఎన్టీఆర్‌కు భారతరత్ కోసం ఇప్పుడుమరోమారు టిడిపి గట్టిగా పట్టబట్టే అవకాశం ఉంది. ఎందరికో భారతరత్న వస్తున్నా..ఎన్టీఆర్‌కు దక్కడం లేదు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలని టీడీపీ బలంగా కోరుతోంది. ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా ఉంది. ఎన్టీఆర్‌కు భారతరత్న సాధించేందుకు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే దళిత్ ఐకన్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీ రామ్‌కు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ కూడా ఎప్పటి నుంచో ఉంది. గతంలో చాలాసార్లు బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి ఈ డిమాండ్‌ను కేంద్రం ముందుంచారు. అలాగే సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, వీర్ సావర్కర్, జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయ్ పూలె, బీహార్ తొలి సీఎం శ్రీకృష్ణ సింగ్, బీపీ మండల్, ఒడిశా మాజీ సీఎం బీజూ పట్నాయక్ తదితరులు కూడా భారతరత్న రేసులో ఉన్నారు. ఈసారి దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నను ఎవరికి ప్రకటిస్తారన్న అంశంపై ఆసక్తికర చర్చ మొదలయ్యింది. ఎప్పటిలానే పలువురు రాజకీయ ప్రముఖులకు భారత రత్న ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరికొందరు ప్రముఖుల పేర్లు కూడా భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రిపబ్లిక్ డే వేళ త్వరలోనే భారత రత్న పురస్కారాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. మరి భారతరత్న పురస్కారం రేసులో ఉన్న ప్రముఖులను పరిశీలిస్తే.. భారత రత్న పురస్కార రేసులో ధివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా, ధివంగత మాజీ ప్రధాని

## ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం ప్రయత్నం

మన్మోహన్ సింగ్ ముందున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. గత ఏడాది అక్టోబర్ మాసంలో రతన్ టాటా కన్నుమూశారు. ముందు నుంచే ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. మరణానంతం ఈ డిమాండ్ మరింత బలపడింది. రతన్ టాటాకు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ మహారాష్ట్ర కేబినెట్ తీర్మానం కూడా చేసింది.



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గత ఏడాది డిసెంబరు 26న కన్నుమూశారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీతో పాటు కొందరు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు కూడా కోరుతున్నాయి. మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలో స్మృతి స్థల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇస్తే ఆశ్చర్యపోనక్కర్లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. కాంగ్రెస్‌తో సుదీర్ఘ అనుబంధం కలిగిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి 2019లో భారత రత్న ఇచ్చిన మోదీ సర్కారు.. 2024లో మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించడం విశేషం. ఈ సారి మూడు లేదా నాలుగురికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. రిపబ్లిక్ డేకి ముందు లేదా ఆ తర్వాత దీనికి సంబంధించి ప్రకటన వచ్చే అవకాశమున్నట్లు సమాచారం. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికల ఉండటంతో.. ఆ తర్వాత భారతరత్న పురస్కారాలను ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది.కాగా గత ఏడాది (2024) ఐదుగురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్, బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వానీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్ సింగ్ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారత రత్న ప్రకటించారు. తొలిసారిగా ఒక సంవత్సరంలో ఎక్కువ మందికి భారతరత్న ప్రకటించడం విశేషం. గతంలో 1999లో నలుగురికి భారత రత్న ప్రదానం చేయడమే ఇప్పటి వరకు గరిష్ఠంగా ఉంది. 1954 నుంచి ఇప్పటి వరకు భారత రత్న పురస్కారం జాబితాలో చోటు దక్కించుకున్న వారి సంఖ్య 53కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది.

# బాలికల ఉన్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది





### డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి
### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి
### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** రాష్ట్రవ్యాప్తంగా బాలికలను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బాలికల ఉన్నతిని వివరిస్తూ కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో ఉన్న లింగ అసమానతలను రూపుమాపే సంకల్పంతో ఈ యొక్క బాలికల దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. అమ్మాయిలకు విద్యతోపాటు సురక్షితమైన వాతావరణాన్ని కలిగించేందుకు బాలికల దినోత్సవం దోహదపడుతుందన్నారు. మహిళలకు అవకాశం కల్పిస్తే ఎన్నో విజయాలు సాధిస్తారని అన్నారు. ఆడబిడ్డ ఇంటికి అందం.. ఆడబిడ్డ కళ్ల ముందు తిరుగుతుంటే ఆ ఇంటికే సంబురమని అన్నారు. జనవరి 24, 1996 సంవత్సరంలో దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరా గాంధీ ప్రమాణం చేశారని గుర్తు చేశారు. ఆ సందర్భంగా 2008లో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం జనవరి 24 జాతీయ బాలికల దినోత్సవంగా ప్రకటించిందన్నారు. బాలికల విద్య, ఆరోగ్యం, భద్రతకు తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బాలికలు అందర్నీ ఉన్నతంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజ్, టౌన్ వర్కింగ్ అధ్యక్షులు రామచందర్ నాయక్, జాంగిర్ అలీ, ప్రభు, యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, మండల అధ్యక్షులు బోస్ రవి, టౌన్ అధ్యక్షులు భాను కిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, కర్రోల రమేష్, వెంకటేష్, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి

### బిఆర్ఎస్ నాయకులు కొంపల్లి జగదీష్ నేత



**గండిపేట్ టక్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలో భాగంగా అర్హులైన ప్రతి పెద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించేలా చూడాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కొంపల్లి జగదీష్ నేత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం ఆయనా 6 గ్యారంటీలో భాగంగా ఒక్క ఫ్రీ బస్ పథకం తప్ప ఇంకా ఏమి కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. అలాగే ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాలు కూడా గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసినవి అని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క పథకం కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిశీలించాలన్నారు

## ఆర్.ఎం.పి కొండోజు వెంకటచారి చిత్రపటానికి ఎంఎల్ఏ నివాళులు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ,సీనియర్ ఆర్.ఎం.పి డాక్టర్ కొండోజు వెంకటాచారి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినారు.విషయం తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం రోజు వెంకటాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.కాంగ్రెస్ నాయకులు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



### ఆడపిల్లను రక్షించుకుందాం- ఆడపిల్లను చదివించుకుందాం, మోడల్ స్కూల్లో ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం..!

**జగిత్యాల బ్యూరో ముస్తాఫా (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మోడల్ స్కూల్ లో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ అండ్ థైర్ కెరీర్ అనే అంశం పైన శిక్షణ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ సుంకరి రవి నిర్వహించారు.ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, వారి ప్రవర్తన, అమ్మానాన్నల ప్రేమ, చదువు కెరీర్, విషయాలను గురించి చర్చించారు. లీడ్ ఇండియా ట్రైనర్లు శ్రీనివాస్, తిరుపతి లు, విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం పట్ల, విద్యార్థినీలు వారి తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ సుంకరి రవి మాట్లాడుతూ తల్లిదండ్రుల తోడ్పాటు ఉంటే ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ తిరుపతి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

### సన్నహక సభకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు..!

**జగిత్యాల బ్యూరో ముస్తాఫా (క్రైమ్ మిర్రర్):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఫిబ్రవరి 7 చలో హైదరాబాద్ వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహానగరంలో మహా ప్రదర్శన విజయవంతం చేయడం కోసం అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల లో సన్నాహక సదస్సుకు నిర్వహించరు. ఈ సదస్సు కు జగిత్యాల నియోజకవర్గ నాయకులు ప్రత్యేక వాహనాలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు నక్క సతీష్, పట్టణ అధ్యక్షులు బొల్లారపు దివాకర్, రూరల్ మండల అధ్యక్షులు దాసరి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు మారంపల్లి విజయ్, నలవాలా లక్ష్మణ్, తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.




# ఆర్కపల్లి కార్యదర్శి పై జిల్లా అధికారికి ఫిర్యాదు





**మాడ్గుల జనవరి 24 (క్రైమ్ మిర్రర్):** మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి గ్రామా కార్యదర్శి సత్యనారాయణ రాజు చేసిన అవకతవకలకు బాద్యుడైన ముకురోజు కృష్ణమాచారి శుక్రవారం రంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ ను కలిసి తన ఇంటి సమస్యను,తనను ఇబ్బంది పెట్టిన గ్రామ కార్యదర్శి సత్యనారాయణ రాజు వారికి సహకరించిన మండల పంచాయతీ అధికారి వేజన్న పై రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు బాధితుడు కృష్ణమాచారి చెప్పారు.ఈ విషయంపై డిపిఓ విచారణ జరిపి బాధ్యులపై తగు చర్య తీసుకుంటామని ఆయన చెప్పినట్టు కృష్ణమాచారి వివరించారు.ఈ సందర్భంగా కృష్ణమాచారి మీడియాతో మాట్లాడుతు తమకు న్యాయం జరిగేవరకు పట్టు విడువనని అధికారులతో పాటు నాయకులని సైతం కలుస్తున్న ముకురోజు కృష్ణమాచారి అదేవిధంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాద పూర్వకంగా కలిసిక్యూ న్యూస్ కార్యాలయంలో తన ఇంటి సమస్యను ఆయన దృష్టికి తీసుకుపోగా ఆయన ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధ్యులైన అధికారులపై చర్య తీసుకోవాల్సిందిగా ఉన్నత అధికారులకు సూచించినట్టు ఆయన చెప్పారు.మా మండలంలో ఒక పేరున్న నాయకుడు అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని అందుకే కార్యదర్శిని మండల స్థాయి అధికారులు కాపాడుతున్నారని కృష్ణమాచారి వాపోయారు ఇలాంటి వారిని వెనుకేసుకొచ్చే నాయకులు సమాన్య ప్రజలకు ఎంన్యాయం చేస్తారని, అన్యాయం జరిగితే ఎవ్వరి దగ్గెరికి వెళ్లాలని ఆర్కపల్లి గ్రామస్తులు గుస్సా అవుతున్నారని ఆయన తెలిపారు.ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు,పన్నినా, రాజకీయాలు చేసిన న్యాయపోరాటం మాత్రం ఆగదని ఎంతటి మహోన్నత వ్యక్తులైన బెదిరేది లేదని తేల్చి చెప్పారు.



### అంగన్వాడీ లో ఆటల పోటీలు, అక్షరాభ్యాసం...!

**జగిత్యాల బ్యూరో ముస్తాఫా (క్రైమ్ మిర్రర్):** ఐసిడిఎస్ ప్రాజెక్టు జగిత్యాల సిడిపిఓ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మ్యూజికల్ చైర్ హౌ టు ఇన్ మరియు తాడు కిందికి వెళ్లి దూరడం ఆటలు ఆడించడం జరిగినది పిల్లలలో శారీరక మానసిక చిన్న కండరాల అభివృద్ధి పెద్ద కండరాల అభివృద్ధి పిల్లల యొక్క మేధాశక్తిని పెంపొందించబడుతుందని తల్లులకు తెలియజేయనైనది మరియు పొలాస అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాస కార్యక్రమం మూడు సంవత్సరములు దాటిన పిల్లలకు చేయించడం జరిగినది పిల్లలతో వర్క్ బుక్స్ చేపించి తల్లులకు అవగాహన కల్పించనైనది ఈ కార్యక్రమంలో సి డిపిఒ లో మమత సూపర్వైజర్ రాజశ్రీ తల్లులు పిల్లలు అంగన్వాడీ టీచర్లు మమత శారద ప్రభ గంగ లక్ష్మి పాల్గొన్నారు.

### టిఎన్జీవోస్ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ




**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 24 (క్రైమ్ మిర్రర్ ):** టిఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో భద్రాచలం టిఎన్జివోస్ టేబుల్ క్యాలెండర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అమర్నేని రామారావు చైతన్య భార్గవ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగస్తులు ఏ ప్రభుత్వ పాలనలో అయిన ప్రధాన భూమిక పోషిస్తారని, అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకి అందుబాటులో ఉంటూ జవాబిదారితనంతో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోనికి తీసుకెళ్లడంలో అహర్నిశలు కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరబాబు, జిల్లా నాలుగో తరగతి సంఘం అధ్యక్షులు సాదిక్ పాషా, ట్రెజరర్ పడిగ నరసింహారావు, గాంధీ, కృష్ణ, లింగమూర్తి, మబ్బు ప్రసాద్, శ్రీనివాస్, కిరణ్, సోమయ్య, ఉష, అంజిబాబు, హరి, బ్రహ్మారావు, బాలకృష్ణ వెంకటరమణ, రామకృష్ణ, వెంకటేష్ తదితర డిపార్ట్మెంట్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## ఐ సి డి ఎస్ బేటి ఆధ్వర్యంలో బచావో బేటి పడావో కార్యక్రమం






**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రం మొదటి సెంటర్లో ఐ సి డి ఎస్ సునీత సైట్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందిసూపర్వైజర్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎన్జీవో కోఆర్డినేటర్ శోభా రాణి బేటి బచావో బేటి పడావో శీర్షిక పైన మాట్లాడుతూ కిశోర బాలికలతో ఆడపిల్లలను ఎదగనిద్దాం చదవనిద్దాం బ్రతకనిద్దాం ప్రతి ఆడబిడ్డ చదువుకోవాలని చదివే ఒక జీవితానికి లక్ష్యమని ఆడపిల్లల 18 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం చేసుకోవాలని బాల్య వివాహాలు చేసుకోవద్దని బాల్యవి వాళ్ళు చేసుకుంటే ఆడపిల్ల జీవితం నష్టమవుతుందని ఆడపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు ఎక్కడ ఎవరి దగ్గర మోసపోకూడదని ధైర్యంగా ఎదిరించాలని ధైర్యంగా మాట్లాడాలని కిశోర బాలికలతో ర్యాలీ నిర్వహించడం ప్రతిజ్ఞ చేయించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎన్జీవో కమ్యూనిటీ సోషల్ వర్కర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, శైలజ ,జానకి కవిత ,మంజుల ,పద్మజ ,అంగన్వాడి టీచర్ దాడి అరుణ ,అపర్ణ శోభారాణి ,కృష్ణవేణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం...!

## చించల్ పేట్ గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే...!

## పారదర్శక పాలన కోసమే ప్రజా పాలన గ్రామసభలు..!

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య...!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించే విషయంలో పూర్తి పారదర్శకత కోసమే రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.శుక్రవారం వికారాబాద్ నవాబ్ పేట్ మండలం చించల్ పేట్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం అమలు చేయనున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల జనవరి 26 నుండి రాష్ట్రంలో పేద ప్రజల కొరకు నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయాలనే ఉద్దేశంతో గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడి సాయం,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించడం తో పాటు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు.ఈ నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.లిస్టులో పేర్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందవద్దని,దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారి పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జయరాం,ఎంపీఓ విజయ్ కుమార్,ఏపీఓ లక్ష్మి దేవి,పంచాయతీ కార్యదర్శి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సరిహద్దు దాటుతున్న పీడీస్ బియ్యం

## పది క్వింటాల పీడీస్ స్వాదీనం చేసుకున్న ఎస్సై పవన్ కుమార్

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్:** పేదలకు అందాల్సిన రేషన బియ్యం అక్రమంగా రాష్ట్ర సరిహద్దులు దాటుతోంది. రేషన్ షాపుల నుంచి పేదలకు అందాల్సిన బియ్యం వ్యాపారంగా మారిపోయింది. కిలోల నుంచి టన్నుల వరకు పెద్ద మొత్తంలో విక్రయిస్తూ దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. స్థానికంగా కొనుగోలు చేసి రాష్ట్ర సరిహద్దులను దాటిస్తున్నారు. ఇదే క్రమంలో మహాదేవపూరు మండల కేంద్రంలో వాహన తనిఖీలు చేస్తున్న ఎస్ఐ పవన్ కుమర్ పది క్వింటాల పిడిఎస్ బియ్యంతో మహారాష్ట్రకు వెళ్తున్న బొలెరో వాహనాన్ని పట్టుకొని స్టేషన్ కు తరలించారు. మహారాష్ట్రలోని సిరంచ గ్రామానికి చెందిన జనగాం సడవలి మరియు వకీల్ అనే వ్యక్తులు ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్టు, పట్టుబడిన నిందితులను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

# తర్మాకోల్ తో అయోధ్య రామాలయన్ని తయారుచేసిన పాఠశాల విద్యార్థిని



**కామారెడ్డి క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా కృష్ణాజివాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కుమ్మరి అక్షర తర్మకోల్ తో తయారుచేసిన అయోధ్య రామాలయం అందర్నీ ఆకట్టుకుంటుంది.మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల నిర్మించిన అయోధ్య రామాలయం లానే తర్మకోల్ తో నమూనా అయోధ్య రామాలయాన్ని నిర్మించి అందరి చూపులను ఆకర్షించింది.ఆమె చేసిన నమూనా అయోధ్య రామాలయాన్ని చూసిన వారందరూ కుమ్మరి అక్షరను అభినందించారు.

# జుక్కల్ గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు



**జుక్కల్ క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం కోసం నిర్వహిస్తున్న గ్రామసభలలో భాగంగా శుక్రవారం కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశ్యంతో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితా రూపొందించడం జరిగిందన్నారు.జాబితాలో పేరు లేని వారు ఎటువంటి ఆందోళన చెందల్సిన అవసరం లేదని,లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉంటే గ్రామ సభలో కానీ మండలంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.



# నేడు నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలో కరెంటు ఉండని ప్రాంతాలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలోని పలు ఫీడర్లల్లో శనివారం విద్యుత్ సరఫరాలలో అంతరాయం విధిస్తున్నట్లు ఏఈ వి.మణికంఠ ఒక ప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంబాగ్ సబ్‌స్టేషన్ ఉస్మాన్‌సాగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు రాందేవ్‌గూడ, ఇబ్రహీంబాగ్, నార్సింగి రోడ్డు, తారమతిబారదారి మెయిన్ రోడ్డు, కోకాపేట్ సబ్‌స్టేషన్ బాఉఖాన్ ఫీడర్ పరిధిలో ఉదయం ఒంటి గంట నుంచి 4 గంటల వరకు 250 గజాల స్థలం, గోల్డెన్ మైల్, బాబుఖాన్ విల్లాస్, గ్రాండ్ ఇన్‌ఫ్రా టెక్ విల్లాస్, దంతూ స్వీట్ హౌజ్, అకాష్ పత్రా ఫీడర్ పరిధిలో సెరెంటి అపార్ట్‌మెంట్, ఉదయ్‌నగర్ కాలనీ, రెడ్డి బస్తీ, కోకాపేట్ గవర్నమెంట్ స్కూల్, డిపిఆర్ అపార్ట్‌మెంట్, ఎర్త్‌ఉడ్ అపార్ట్‌మెంట్, రాజపుష్ప, వెస్ట్ ఎవెన్యూ విల్లాస్, ఓపెన్ స్కై విల్లాస్, వెర్‌టెక్స్, గంచి హిల్స్ ఫీడర్ పరిధిలో ఉస్మాన్‌పార్కు, గన్‌ఫోర్ సీజన్, ఒసియన్ పార్క్ మెయిన్ రోడ్డు, సన్‌షైన్ అపార్ట్‌మెంట్, ఒసియన్ పార్కు ఫీడర్ పరిధిలో పావనీ విల్లాస్, లెజెండ్ చిమీస్ ఎచ్చో విల్లా, కోకాపేట్ ఫీడర్ పరిధిలో కోకాపేట్ గ్రామం, లెన్‌జా అపార్ట్‌మెంట్, జెశ్విత్ లగ్జరీ అపార్ట్‌మెంట్, కోకాపేట్ 60 గజాల స్థలం, కోకాపేట్ 80 గజాల స్థలం, రాజీవ్ గృహకల్ప, గ్రీన్ బ్లూజంస్ అపార్ట్‌మెంట్, ఎడెన్ గార్డెన్స్, పోలూమి , అలూర నార్త్ స్టార్స్ విల్లాస్, బృందావన్ కాలనీ ఫీడర్ పరిధిలో బృందావన్ కాలనీ, కృష్ణా గోషాల ఫీడర్ పరిధిలో 7 హిల్స్, అల్లూ స్టూడియో వెస్టర్న్ మిడోస్ కృష్ణ గోసేవా, శ్రీనగర్ ఫీడర్ పరిధిలో గండిపేటగగ్, శ్రీనగర్, గ్రే హోమ్స్, లెజెండ్ ఫీడర్ పరిధిలో లెజెండ్ విల్లాస్, మై హోమ్ కన్‌స్ట్రాక్షన్స్ ఫీడర్ పరిధిలో మై హోమ్ తక్షాయ టవర్స్, బాలాజీనగర్ ఫీడర్ పరిధిలో మంచిరేవుల, మాన్‌స్తీ విల్లాస్, గ్రీన్ లాండ్ అండ్ హై హింద్ కాలనీ, న్యూ నార్సింగి ఫీడర్ పరిధిలో నార్సింగి గ్రామం తదితర ప్రాంతాల్లో కోత ఉంటుందన్నారు. మరమ్మత్తుల కారణంగా ఈ కోతలు విధిస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

## రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ ఏ.బాలాజీ

**గండిపేట్(క్రైం మిర్రర్):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ ఏ.బాలాజీ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్, స్టాఫ్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పీడీపీ చౌరస్తా వరకు ప్లకార్డులు, బ్యానర్లు చేతపట్టుకొని ర్యాలీ చేపట్టారు. అలాగే విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంగా వచ్చిన కారు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీ





**గండిపేట్(క్రైం మిర్రర్):** అతివేగంగా వచ్చిన కారు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకోట్టింది. కారులోని ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్‌పూర్ ఎస్‌బీఐ బ్యాంక్ సమీపంలో అతివేగంగా వచ్చిన కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను బలంగా ఢీకోట్టింది. కారులోని ఎయిర్ బెలూన్‌లు ఓపెన్ కావడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# శ్రీరామ్‌నగర్‌లో డ్రైనేజీలను క్లీన్ చేయించిన బీఆర్ఎస్ నాయకుడు మల్యాద్రినాయుడు

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకుడు మల్యాద్రినాయుడు అన్నారు. శ్రీరామ్‌నగర్ కాలనీ త్రివేణి స్కూల్ లైన్‌లో గత మూడు రోజులుగా డ్రైనేజీ పొంగిపోర్లుతుందన్నారు. దీంతో స్థానికంగా తీవ్ర దుర్వాసనతో పాటు ప్రజలు ముక్కుమూసుకోని బయటకు వెళ్లే పరిస్థితి నెలకొంటుందన్నారు. ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తాత్కలికంగా క్లీన్ చేయించడం జరిగిందన్నారు. దీనికి అతి త్వరగా పర్మినెంట్ సోల్యూషన్ చేపట్టేలా కృషి చేస్తామన్నారు.

# ఇతర సంస్థలకు కాంట్రాక్టు ఉన్నా మున్సిపల్ సిబ్బంది చేత పనులు ఎందుకు చేయిస్తున్నారు.

## మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ



**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సెక్రటేరియట్ కాలనీ రోడ్డులోని డివైడర్(మీడియన్)లో ఆనందా హోమ్స్ వారి అడ్వర్టైజ్‌మెంట్ బోర్డులతో పాటు మొక్కల నిర్వహణ కాంట్రాక్టు కూడా పొంది ఉన్నారని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. పొంది ఉన్నా మున్సిపల్ అధికారులు తెలిపిన దరిమిల్లా అట్టి నిర్వహణ కూడా సరిగ్గా చేయడం లేదని గతంలో మున్సిపల్ అధికారుల దృష్టికి తేవడం జరిగిందన్నారు. ఈ విషయమై మోక్కల నిర్వహణ మున్సిపల్ సిబ్బంది చేయడం ఏ లెక్కన చేస్తున్నారో వివరంగా ప్రజలకు స్పష్టంగా తెలియపరచాలసిన బాధ్యతద మున్సిపల్ అధికారులపై ఉందన్నారు. పని చేయడానికి కాంట్రాక్టు ఉన్ననూ మళ్లి తిరిగి బిల్లులు పనులు చేయడానికి ఏమైనా ప్రయత్నాలు జరుగుతున్నాయా అనే సందేహం వ్యక్తం అవుతుందన్నారు.

# నాసిరకంగా అభివృద్ధి పనులు

## రోడ్లపై, ఇళ్లల్లోకి చొచ్చుకు వస్తున్న డ్రైనేజీ నీరు

## ఇబ్బందులు పడుతున్న ప్రజలు

## పట్టించుకోని అధికారులు







**గండిపేట్(క్రైం మిర్రర్):** నాసిరకంగా పనులు చేపట్టడంతో అవి ప్రజలకు ఉపయోగకరంగా కాకుండా మరిన్ని తిప్పలు తీసుకువచ్చే పరిస్థితి ఏర్పడింది. అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల అలసత్వానికి ప్రజలు అవస్తలు పడే దారుణమైన పరిస్థితి నెలకొంటుంది. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్‌లో గత కొన్ని రోజులు క్రితం రోడ్లను తవ్వి డ్రైనేజీ పనులు, నూతన రోడ్లను వేశారు. కానీ అవి సక్రమంగా నిర్వహించకపోవడంతో సమస్య మొదటికి వచ్చింది. సరైన లెవల్‌ను చూసుకోకుండా కాంట్రాక్టర్ పనులను తన ఇష్టానుసారంగా నిర్వహించారు. ఎక్కడపడితే అక్కడ ఎత్తులు, డౌన్‌లు చేసుకోని పనులను చేపట్టాడు. దీంతో డ్రైనేజీ నీరు సరిగ్గా వెళ్లలేని పరిస్థితి ఎదురవుతుంది. నీరు డ్రైనేజీ గూండా వెళ్లకుండా అవి పైకి వస్తు రోడ్లపై, ఇళ్లల్లోకి చొచ్చుకు వస్తున్నాయని స్థానికులు వెల్లడిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎలాంటి చొరవ తీసుకోకపోవడంతో కాంట్రాక్టర్ తన ఇష్టానుసారంగా డ్రైనేజీ రోడ్డు పనులను చేపట్టారని ఇలాంటి చర్యలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వీరి నిర్వాహకంతో స్థానిక ప్రజలు అనేక అవస్తలు పడే దుస్థితి ఏర్పడుతుంది. ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ దారి గూండా ప్రయాణించేందుకు వాహనాదారులు, పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోని ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

## పిట్లంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని పేకాట స్థావరంపై శుక్రవారం పిట్లం పోలీసులు దాడి చేశారు.పిట్లం ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం....మండల కేంద్రంలోని పాత అశోక్ దాబా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో పేకాట స్థావరం పై దాడి చేసి.పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.5650 నగదు,10 మొబైల్ ఫోన్లు,రెండు బైకులను స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ మేరకు వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని పిట్లం ఎస్ఐ రాజు తెలిపారు.అసంగిక చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ స్వచ్ఛంద సంస్థ 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన షబ్బీర్ అలీ





**కామారెడ్డి క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా కేంద్రంలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ జాతీయ ఎన్.జి.ఓ(పౌర మానవ హక్కుల స్వచ్ఛంద సంస్థ) యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు షబ్బీర్ అలీ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ....కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ చేస్తున్న స్వచ్ఛంద సేవలు ఆదర్శ దాయకమని ఎంతో స్ఫూర్తిదాయకమని అలాగే ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగిస్తూ,ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ,రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరునికి కలిగి ఉన్నటువంటి వారి వారి హక్కులను తెలియజేస్తూ,వారిని చైతన్య పరుస్తూ,విద్య మరియు వైద్య సేవలు అందిస్తున్న విధానాన్ని ఆయన అభినందించారు.అదేవిధంగా ప్రభుత్వం తరఫునుంచి ఏదైనా సహాయ సహకారాలు కావాలన్నా తనను సంప్రదించవలసినదిగా పేర్కొన్నారు.సంస్థ వ్యవస్థాపకులు మంచి కట్ల అనిల్ చేస్తున్న కృషి అమోఘం అన్నారు.కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ వ్యవస్థాపకులు అయినటువంటి మంచికట్ల అనిల్ కుమార్ ను సమాచార కమిషనర్ గా నియమించుటకై సంస్థ తరఫునుంచి వినతి పత్రాన్ని షబ్బీర్ అలీకి అందజేశారు.ఇట్టి విషయంపై షబ్బీర్ అలీ సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తను ఈ విషయాన్ని తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నార్త్ జోన్ ఇంచార్జ్-1 కరీముద్దీన్,కార్యదర్శులు కాకర్ల అశోక్,శివ చంద్రం,జిల్లా కోఆర్డినేటర్.షేక్ ముజీబ్,మరియు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సభ్యులు,ఎండి.యూసోఫుద్దీన్,సయ్యద్ మెహ్రాజొద్దీన్,బి.సాయిలు కె.మల్లికార్జున్,మీర్జాపురం రామ కృష్ణ,డి.భాస్కర్ నయీమ్,వసంత్ పాటిల్,అబ్దుల్ జలీల్,మొహమ్మద్ హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో నవయువ యూత్ క్లబ్ కృషితో బోరు పనులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్‌లోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో బాబుల్‌రెడ్డినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బోరు నీటి సమస్యను పరిష్కరించడం ప్రశంసనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.అనిత పేర్కొన్నారు. ఈ సమస్యను నవ యువ యూత్ క్లబ్ దృష్టికి తీసుకురావడం ద్వారా స్థానిక నాయకులు సంతోష్‌గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో ఈ సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం అందించడం జరిగిందన్నారు. గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులు నీటి సమస్యతో ఇబ్బందిపడడం జరిగిందని అయితే ఈ సమస్యకు క్లబ్ చొరవ తీసుకోని అవసరమైన సహాయాన్ని అందించడం శ్లోఘనీయం అన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన బోరు మాత్రమే కాకుండా కమ్యూనిటీ హాల్ దగ్గర ఉన్న బోరును కూడా అందుబాటులోకి తెచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్‌రెడ్డి, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐడీబీఐ బ్యాంక్ సహకారంతో ఎంపీపీఎస్, జెడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలకు ప్రింటర్, కంప్యూటర్‌ల అందజేత




**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చేయూతనందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్, ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధశరథ్‌నాయక్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐడీబీఐ బ్యాంక్ ప్రాంతీయ కోఆర్డినేటర్ విశ్వనాథ్ ప్రభు, బ్యాంక్ మేనేజర్ వీరరాజు, అఖిలేష్‌సింగ్, జైసింగ్‌లు ఎంపీపీఎస్, జెడ్‌పీహెచ్ స్కూల్స్‌కు ప్రింటర్స్, కంప్యూటర్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి హజరై ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, శ్రీరాములు, బీరప్ప, రవికాంత్‌రెడ్డి, ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## ఎంజీఐటీ కళాశాలలో అగ్నిమాపక దళం వారిచే అవగాహన కార్యక్రమం

గండిపేట్(క్రైం మిర్రర్): మహాత్మగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్, ఫైర్ సర్వీస్ వారి సహకారంతో కళాశాల మెంటెనెన్స్ సిబ్బందికి, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్ ముఖ్య అతిథిగా హజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఫైర్ సిబ్బది ఎన్.బాలకృష్ణ, ఈ.రవీందర్, రాజు, ఫణికుమార్, చంద్రశేఖర్, వెంకటయ్య తదితరులు పాల్గొని కళాశాలలోని విద్యార్థులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రయోగాత్మకంగా వివరించి ఫైర్ జరిగినప్పుడు మొదటి ఐదు నిమిషాలు చాలా సమర్థవంతంగా ఉపయోగించినట్లుయితే ప్రమాదాల తీవ్రతను నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.బాల్‌రెడ్డి, బర్నాబాస్, బి.ధశరథ్, వర్మ, సుధ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి..!

### ఏక్ మామిడి గ్రామసభలో అధికారులు,నాయకులు దరఖాస్తుల స్వీకరణ..!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రజపాలన గ్రామసభ లిస్టులో పేర్లు రాని వారు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని ఏక్ మామిడి గ్రామసభలో పాల్గొన్న అధికారులు అన్నారు.శుక్రవారం నవాబ్ పేట్ మండలం ఏక్ మామిడి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిని శోభారాణి సమక్షంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు.గ్రామ కార్యదర్శి శోభరాణి నాలుగు పథకాల అర్హులైన జాబితాను గ్రామ సభలో గ్రామస్తులకు చదివి వినిపించారు.రైతు భరోసా. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లిస్టులో పేరు రాని వాళ్ళనుండి మండల పశువైద్యాధికారి శ్రీ ప్రియ,పంచాయతీ కార్యదర్శి శోభ రాణి,మాజీ సర్పంచ్ రఫీ,ఉప సర్పంచ్ కృష్ణలు కలిసి లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందుతాయని చెప్పారు.గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదని స్పష్టం చేశారు.జాబితాలో ఉంటే ఉన్నట్లు..లేకపోతే రానట్లు కాదని చెప్పుకొచ్చారు.?అర్హత ఉండి పేరు రాకపోతే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.వాటి ఆధారంగానే ఫైనల్ లిస్ట్ విడుదల అవుతుందని స్పష్టం తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దేవయ్య,పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.




క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# మత్తుకు యువత బానిస కావద్దు

## ఐపీఎస్ తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య






**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** యువత మతు పదార్థాలు, డ్రగ్స్ వంటి చెడు వ్యవసానలకు దూరంగా ఉండి జీవిత లక్ష్యం వైపు పయనించాలని ఐపీఎస్ తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని దొంతాన్ పల్లి గ్రామ శివారులో గల ఐబీఎస్ కాలేజీలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం ఐఎఫ్ హెచ్ఈ హైదరాబాద్ తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సంయుక్తంగా నిర్వహించిన వ్యసనాల నివారణ అవగాహన సదస్సు హైదరాబాద్ నిరమయ తరంగ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ సాయి చైతన్య మాట్లాడుతూ యువత మత్తు ఎదార్థాలు, మాదకద్రవ్యాలవైపు మొగ్గుచూపడం ఆందోళన కలిగిస్తోందన్నారు. యువత వీటికి ఆకర్షణకు గురై ఒకసారి అలవాటుపడితే దానినుంచి బయటకురావడం కష్టమన్నారు. కొంతమంది స్వార్ధపరులు యువతనే టార్గెట్ చేసుకొని మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్నారన్నారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరమని తెలిపారు.అనంతరం నిరామయ్య తరంగ్ అధికారిక లోగోను ఎస్పీ ఆవిష్కరించారు. నిరామయ తరంగ్ భవిష్యత్తు ప్రణాళికలను వివరించే వీడియో ప్రజెంటేషన్ విద్యార్థులచే నుక్కడ్ నాటక్ (వీధి నాటకం) ప్రదర్శన చేశారు. మాదకద్రవ్యాల వినియోగ భయానకతను ఆవిష్కరించడంతోపాటు సామూహిక చర్యల యొక్క ప్రాముఖ్యతను హైలెట్ చేసింది. అతిథులు, విద్యార్థులు డ్రగ్ ఫ్రీ సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి రిజిస్ట్రార్ విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. ఎస్ విజయలక్ష్మి, డైరెక్టర్ కల్నల్ ఎస్.పి. విశ్వనాథ్, అడ్మినిస్ట్రేషన్ జాయింట్ రిజిస్ట్రార్ మధుసూదన్ రావు, డైరెక్టర్ డా. వేణు గోపాల్ రావు, వైస్ ఛాన్సలర్ డా. ఎల్ ఎస్ గణేష్, తెలంగాణ యాంటీ-నార్కోటిక్ బ్యూరో డిఎస్పి హరీష్ చంద్రారెడ్డి, మోకిల ఎస్సై ధార్మియా రాథోడ్, విద్యార్థులు, పాల్గొన్నారు.





## నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో పశు సంక్రాంతి

**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్లు, డైరెక్టర్ల ఆధ్వర్యంలో సంక్రాంతి పశు జాతర నిర్వహించారు. దానికి పలు రాష్ట్రాల నుంచి బర్రెలు, ఆవులను పెద్ద ఎత్తున తీసుకువచ్చారు. గండిపేట మండల పరిధిలో ఉన్న గ్రామ ప్రజలందరూ నార్సింగికి వచ్చి గేదెలను చూడటానికి భారీ ఎత్తున జనాలు రావడం జరిగడింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వేణుగౌడ్, వైస్ చైర్మన్ ధశరథ్‌యాదవ్, డైరెక్టర్ మొద్దు ధర్మపురిముదిరాజ్, కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి, వట్టినాగులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గ్రామ పెద్దలు శిష్పల్‌సింగ్, కుమ్మరి శేఖర్, బుడల అరుణ్‌కుమార్‌ముదిరాజ్, తారాసింగ్, అల్లం కిష్టయ్యయాదవ్, సొమాయాల మల్లేష్‌ముదిరాజ్, మంగాలియాదగిరి, గొరెంకల నర్సింహ్మముదిరాజ్, మొద్దు సాయిరాంముదిరాజ్, డైరెక్టర్లు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పశుసంక్రాంతిలో నాలుగు గేదెలను 10 లక్షలకు కోనుగోలు చేసిన మంగళారం శ్రీశైలం



**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి వ్యవసాయ మారెకట్ కమిటి ఆధ్వర్యంలో సంక్రాంతి పశుల జాతర నిర్వహించారు. వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన మంగళారం శ్రీశైలంయాదవ్ 10 లక్షల రూపాయలకు నాలుగు గేదెలను అమ్మకాల్లో మొదటి స్థానం వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన మంగళారం శ్రీశైలంయాదవ్ ప్రకటించి కోనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి గేదెలను అందించారు.

## నార్సింగిలో జోరుగా పశు సంక్రాంతి జాతర



**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి వ్యవసాయ మార్కెట్‌లో పశు సంక్రాంతి జాతర సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నుంచి నార్సింగి వ్యవసాయ పశుల మార్కెట్‌లోకి పెద్ద ఎత్తున పశువుల క్రయవిక్రయాలు జరిగాయి. ఈ పశువుల సంతలో గుజరాత్ రాష్ట్రానికి చెందిన దులియా జాతి గ్బే ఏకంగా నాలుగు లక్షల 50 వేల రూపాయలకు శేరిలింగంపల్లి మండలం నల్గొండ గ్రామానికి చెందిన వెంకటరెడ్డి కోనుగోలు చేశారు. కొనుగోలు చేసిన వెంకటరెడ్డికి నార్సింగి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కోట వేణుగౌడ్ రసీదు కోనుగోలు పత్రాన్ని అందజేశారు. ఈ పశు సంక్రాంతి జాతరలో నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ దశరథ్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ ,ఏర్పుల కుమార్, లక్ష్మీ శ్రీ, డైరెక్టర్లు పాల్గొన్నారు.





## ఇటుక భట్టీ నుండి విముక్తి

### బాలకార్మికుల ఆర్తనాదాలకు చరమగీతం

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులోని ఇటుకభట్టీ (తిరుమల బ్రిక్స్ కంపెనీ)లో కనీస వేతనాలు, సౌకర్యాలు లేకుండా కష్టించి పనిచేస్తున్న 12 మంది కార్మికులు, నలుగురు బాలకార్మికులను విముక్తి చేయడం ద్వారా సబ్ కలెక్టర్ ఏం. నారాయణ్ అమిత్, డీఎస్పీ రాజశేఖర్ రాజు ప్రధాన పాత్ర పోషించారు.గుర్తు తెలియని వ్యక్తి ఫిర్యాదు ఆధారంగా శుక్రవారం నిర్వహించిన తనిఖీల్లో, కార్మికులు తెల్లవారుజామున 3 గంటలకు లేచి పని చేస్తుండటం, భోజన సౌకర్యాలు సరిగా లేకపోవడం, విద్య, వైద్య సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం గమనించారని సబ్ కలెక్టర్ తెలిపారు.తనిఖీల్లో భాగంగా ఒడిస్సా నుంచి వచ్చిన కార్మికులు దయనీయ పరిస్థితుల్లో పనిచేస్తున్నట్లు తేలింది. వీరికి రోజుకు నాలుగు గంటల నిద్ర మాత్రమే లభిస్తుండగా, వారానికి కేవలం రూ.400 మాత్రమే వేతనంగా చెల్లిస్తున్నారని పేర్కొన్నారు.ఇటుక భట్టీకి వ్యవసాయేతర భూమి అనుమతి (నాలా), పర్యావరణ అనుమతులు, గ్రామపంచాయతీ అనుమతులు, మైనింగ్, నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఓసీ) లేవని అధికారులు గుర్తించారు. ఇటుక భట్టీ నిర్వాహకుడు రమణపై కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు.విముక్తి పొందిన కార్మికులను నల్గొండ శిశు సంరక్షణ కేంద్రానికి తరలించి, అక్కడి నుంచి వారి సొంత ప్రాంతాలకు పంపినట్లు అధికారుల తెలిపారు. సబ్ కలెక్టర్ అమిత్ ఇటుకభట్టీల నిర్వహణపై సీరియస్‌గా స్పందిస్తూ, తగిన అనుమతులు లేకుండా ఇటుకభట్టీలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్. హరిబాబు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ, రూరల్ ఎస్ఐ లోకేష్, ఆపరేషన్ స్మైల్ ఎస్ఐ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## హెల్మట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలి

గండిపేట్(క్రైం మిర్రర్): జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు ఆరాంఘర్ చౌరస్తాలోని స్టేషన్ ఆవరణలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ మెటిరియల్స్, ఎస్‌సీఎస్‌సీ వాలంటీర్లు 20 మందితో ప్లకార్డులు ప్రదర్శిస్తు రోడ్డుపై వెళ్తున్న వాహనాదారులకు అవగాహన కల్పించారు. ప్రజలు ట్రాఫిక్ నియమనిబంధనలను పాటించాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు అన్నారు. హెల్మట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలను నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నవాబ్ పేట్ మోడల్ స్కూల్




## ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఆదర్శ పాఠశాలలో 2025-26 సంవత్సరానికి సంబందించి 6వ,తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఎన్ కృష్ణకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో6వ,తరగతి నుంచి 10వ,తరగతి వరకు ప్రవేశాలు కల్పిస్తామన్నారు.జనవరి 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.బీసీ,ఎస్సీ, ఎస్టీ,పిహెచ్సీ,ఈడబ్ల్యూఎస్(BC, SC, ST, PHC, EWS%) విద్యార్థులు రూ.125, ఓసి విద్యార్థులు రూ.200 చెల్లించి ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకోవాలన్నారు.6వ, తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 13 ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు,7వ,తరగతి నుంచి 10వ,తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు ప్రవేశ పరీక్ష స్థానిక మోడల్ స్కూల్లోనే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# పసిడి ధరలు మరింత పైపైకి

## 83వేలు దాటిన పదిగ్రాముల బంగారం ధర

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** బంగారం ధర మరోమారు అందనంతంగా అమాంతంగా మరింత పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో దీనికి భారీగా డిమాండ్ ఏర్పడింది. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల పసిడి ధర రూ.83 వేలు దాటింది. ఈ మార్కు దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. 99.9 స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల పసిడి రూ.200 పెరిగి రూ.83,100కి చేరుకున్నట్లు ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం కూడా రూ.200 పెరిగి రూ.82,700కి చేరినట్లు అసోసియేషన్ పేర్కొంది. అటు వెండి సైతం కిలోకు రూ.500 మేర పెరిగింది. క్రితం ట్రేడింగ్‌లో రూ.93,500గా ఉన్న వెండి కిలో తాజాగా రూ.94 వేల మార్కుకు చేరుకుంది. అంతర్జాతీయ విపణిలో బంగారం ఔన్సు 2780 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 31.32 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో ఎలా వ్యవహరిస్తారనే అంశంపై ఇంకా అనిశ్చితి కొనసాగుతోంది. ఎన్నికల వేళ ప్రపంచ ఆర్థికంపై ప్రభావం చూపేలా వ్యాఖ్యలు చేసిన ట్రంప్.. ఇతర అంశాల్లోనూ మున్ముందు ఎలా వ్యవహరిస్తారనే దానిపైనా ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సురక్షిత పెట్టుబడి సాధనంగా పసిడిని భావిస్తుండడంతో దీనికి డిమాండ్ పెరుగుతోందని యాక్సిస్ సెక్యూరిటీస్‌లో రీసెర్చ్ అనలిస్ట్ దేవేయ గగలానీ అభిప్రాయపడ్డారు. కేంద్రం ప్రవేశపెట్టనున్న బడ్జెట్, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయాలు మున్ముందు బులియన్ మార్కెట్లో బంగారం ధర గమనాన్ని నిర్దేశించనున్నాయని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన అనలిస్ట్ జతిన్ త్రివేది పేర్కొన్నారు.



# ప్రభుత్వ అభివృద్ధి పనులతో పల్లెల్లో పండగే..

## అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

## మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** కూటమి ప్రభుత్వ అభివృద్ధి పనులతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొందని.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి అన్నారు. గురువారం నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం, గుడిమెట్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 51 లక్షలతో పూర్తిచేసిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర గృహ నిర్మాణం; సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి.. నందిగామ శాసన సభ్యులు తంగిరాల సౌమ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ప్రారంభించారు. తొలుత గుడిమెట్ల శివారు లక్ష్మీపురంలో హౌసింగ్ కాలనీ వరకు జిల్లా ప్రజాపరిషత్ నిధులు రూ. 15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం మంత్రివర్యులు పలు సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నేత లోకేష్ రాత్రనక పగలనకా కష్టపడుతు న్నారని పేర్కొన్నారు. ప్లలెల్లో రహదారులు, డ్రైనేజీ తదితర వ్యవస్థలను ఆధునికీకరించడం వల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఒక పద్ధతి ప్రకారం, సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై నమ్మకంతో లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. గూగుల్, టీసీఎస్, రిలయెన్స్ వంటి పెద్ద సంస్థలతో చేసిన చర్చలు ఫలిస్తున్నాయని మంత్రి పార్థసారథి తెలిపారు.

# గోమతి నదీ కాలుష్యాన్ని మరచిపోతే ఎలా

## సిఎం యోగిపై సమాజ్‌వాది నేత మండిపాటు

**లక్నో,(క్రైమ్ మిర్రర్):** యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై సమాజ్ వాది పార్టీ విరుచుకుపడింది. లక్నోలోని గోమతి నదిలో కాలుష్యాన్ని ఎత్తిచూపుతూ యమునా నది పరిశుభ్రతపై ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్‌పై యోగి చేసిన విమర్శలను తిప్పికొట్టింది. బిజెపి కేవలం ప్రశ్నలు మాత్రమే సంధిస్తుందని, సమాధానం ఇవ్వదని ఎస్పి నేత ఫక్రుల్ హసన్ చాంద్ ధ్వజమెత్తారు. 2014లో గంగానది సహా దేశంలోని నదులన్నింటినీ ప్రక్షాళన చేస్తామని బిజెపి హామీ ఇచ్చిందని, యుపి ముఖ్యమంత్రి యోగి యమునా నది పరిశుభ్రతపై సంధించిన ప్రశ్నకు బిజెపియే సమాధానమివ్వాలని అన్నారు. ఈవిధంగా బిజెపి హామీలను వారే నిలదీస్తున్నారని అన్నారు. మురికి కాలువల డంప్‌తో లక్నోలోని గోమతి నది అపరిశుభ్రతకు సాక్ష్యంగా ఉందని ఎద్దేవా చేశారు. కాన్పూర్, లక్నోల్లోని నదుల్లో చేపలే మనుగడ సాధించలేకపోయాయని దుయ్యబట్టారు.

# దేవాదాయశాఖ కమిషనర్ నియామకంపై పిటిషన్

## థర్డ్‌పార్టీ పిటిషన్‌పై హైకోర్టు అసంతృప్తి

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీ దేవాదాయ శాఖ కమిషనర్‌గా కె.రామచంద్రమోహన్ నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. థర్డ్ పార్టీ పిటిషన్ దాఖలు పట్ల న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. 'రామచంద్రమోహన్ పోస్టింగ్‌తో ఎవరికైనా అన్యాయం జరిగితే కోర్టును ఆశ్రయించాల్సింది వాళ్లు కదా? థర్డ్ పార్టీ ఎలా పిటిషన్ దాఖలు చేస్తుందని ప్రశ్నించారు. పిటిషన్‌పై ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించిన న్యాయమూర్తి.. సర్వీస్ మ్యాటర్స్ పరిశీలించే బెంచ్‌కి ఈ పిటిషన్‌ను పంపాలని సూచించారు. హైకోర్టు నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో దేవాదాయశాఖ ప్రస్తుత కమిషనర్ సత్యనారాయణ రిలీవ్ అయ్యే అవకాశముంది. నాలుగు రోజుల కిందట జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో దేవాదాయశాఖ కమిషనర్, ఆ శాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శి సత్యనారాయణను బీసీ సంక్షేమశాఖ కార్యదర్శిగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో దేవాదాయ శాఖ కమిషనర్‌గా రామచంద్ర మోహన్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయన్ను ఎలాగైనా దేవాదాయ కమిషనర్ పదవి చేపట్టనివ్వకుండా కొందరు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయనకు అర్హత లేదంటూ హైకోర్టులో గురువారం ఒకరు పిటిషన్ వేశారు. గతంలో సింహాచలం భూముల కేసులో ఆయన్ను ప్రభుత్వానికి సరెండర్ చేశారని, సస్పెండ్ కూడా అయ్యారని, విజిలెన్స్ విచారణ జరుగుతోందని, అప్పట్లో కోర్టును తప్పుదోవ పట్టించి మళ్లీ ఉద్యోగంలో చేరారని అందులో ప్రస్తావించారు. విచారణ చేపట్టిన హైకోర్టు.. థర్డ్ పార్టీ పిటిషన్ దాఖలు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించింది.

# ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజధాని పనులు

## ఈ నెలాఖరులోగా టెండర్ ప్రక్రియ పూర్తి

## పనులను పరిశీలించిన మంత్రి నారాయణ



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజధాని పనులను ప్రారంభిస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణ ప్రకటించారు. రాజధానిలో శాశ్వత సచివాలయం, హైకోర్టు భవనాల పునాదులలో నిల్వ ఉన్న నీటిని తోడివేసే పనులను మంత్రి శుక్రవారం పరిశీలించారు. టవర్లు, హైకోర్టు రాఫ్ట్ ఫౌండేషన్ వద్ద నీటి పంపింగ్ వద్ద జరుగుతున్న పనుల గురించి ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాజధాని పనులకు సంబంధించి ఇప్పటివరకు 40 టెండర్లు పిలిచామని అన్నారు. జనవరి నెలలోగా టెండర్ల పక్రియ పూర్తి చేసి ఫిబ్రవరి రెండవ వారంలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. న్యాయపరమైన అంశాల కారణంగా పనుల ప్రారంభం ఆలస్యమైందన్నారు. 2015 జనవరి ఒకటో తేదీన ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇస్తే కేవలం 58 రోజుల్లోనే రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని అన్నారు. రాజధాని అమరావతిని ప్రపంచంలో టాప్ 5 లో ఒకటి గా చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ఐకానిక్ భవనాలు డిజైన్లను నార్మన్ ఫాస్టర్ చేత చేయించామన్నారు. అధికారులు, ఉద్యోగులు, జడ్జీలు కోసం 2019కు ముందే మొత్తం 4,053 అపా÷-టం÷-మెంట్లు పనులు ప్రారంభించామని చెప్పారు. తమపై కక్షతో గత ప్రభుత్వం నిర్మాణాలు ఆపేసిందన్నారు. అసెంబ్లీ ని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి సమావేశాల నిర్వహణతోపాటు మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్ గా చేయాలని డిజైన్ చేశామన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు అందరూ ఒకేచోట ఉండేలా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్ లు డిజైన్ చేశామని చెప్పారు. కోటి 3 వేల చదరపు అడుగులతో భవనాలు డిజైన్ చేసి పనులు ప్రారంభించామని, గత ప్రభుత్వం నిర్మాణాలన్నింటినీ నీళ్లలో పెట్టేసిందని ఆరోపించారు. నీళ్లలో ఉండటంతో నాణ్యత కోసం ఐఐటి నిపుణులతో అధ్యయనం చేయించామని మంత్రి చెప్పారు. విద్యుత్ లైన్ లు, డ్రైనేజీలు, తాగు నీటి పైపులు అన్నీ అండర్ గ్రౌండ్ లో ఉండేలా డిజైన్ చేశామన్నారు. గత ప్రభుత్వం మొత్తాన్ని అడవిగా మార్చేసిందని విమర్శించారు. న్యాయపరమైన కారణాలతో పనుల ప్రారంభం ఆలస్యం అయిందని, ఇప్పటి వరకూ మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచామని అన్నారు. జనవరి నెలాఖరు లోగా అన్నీ పూర్తి చేసి ఫిబ్రవరి రెండో వారంలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ డి ఎ, ఇతర శాఖల అధికారులు పాల్గన్నారు.

# బడ్జెట్‌కు చకచకా ఏర్పాటు

## హల్వా వేడుకల్లో పాల్గొన్న నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ(క్రైమ్ మిర్రర్):** ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బ్జడెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను నార్త్ బ్లాక్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బడ్జెట్ తయారీ పక్రియలో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి హల్వాను నిర్మలా సీతరామన్ స్వయంగా పంచిపెట్టారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి, ఉన్నతాధికారులు తుహిన్‌కాంత్ పాండే, అజయ్ సేథ్ తదితరులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదోసారి. ఓ వైపు జీడీపీ వృద్ధి మందగించిన వేళ (6.4 శాతం నమోదు కావొచ్చని అంచనా) 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆమె బడ్జెట్ ప్రతిపాదించనున్నారు. ఈ సారి కూడా డిజిటల్ రూపంలోనే బ్జడెట్ ప్రవేశపెట్టనున్నారు. గడిచిన నాలుగు బడ్జెట్లుగా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నారు. బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది - పార్లమెంట్‌లో దానిని ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే దాదాపు మరో వారం రోజుల పాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బ్జడెట్లోని ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

# వక్ఫ్ సవరణ జెపిసిలో గందరగోళం

## సమావేశం నుంచి విపక్ష ఎంపల సస్పెన్షన్

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** వక్ఫ్ సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ లో భాగమైన ప్రతిపక్ష ఎంపిలు శుక్రవారం సస్పెండ్‌కు గురయ్యారు. సస్పెండ్‌కు గురైన ఎంపిలలో మహ్మద్ జావైద్, కళ్యాణ్ బెనర్జీ(టిఎంసి), ఎ.రాజా (డిఎంకె), అసదుద్దీన్ ఒవైసీ, నాసీర్ హుస్సేన్ (ఎఐఎంఐఎం), మొహిబుల్లా నద్వీ, ఎం అబ్దుల్లా (ఎస్‌పి), అరవింద్ సావంత్, నదీముల్ హక్ (శివసేన యుబిటి), ఇమ్రాన్ మసూద్ ( కాంగ్రెస్)లకు చెందినవారు ఉన్నారు. బిజెపి సమావేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని ప్రతిపక్ష ఎంపి, టిఎంసి నేత కళ్యాణ్ బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం కోసం ఢిల్లీకి చేరుకున్న తర్వాత సభకు సంబంధించిన అంశాలు, తేదీలను మార్చినట్లు చెప్పారని అన్నారు. ఫిబ్రవరి5న జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం సమావేశాన్ని ముగించేందుకు బిజెపి త్వరపడుతోందని కళ్యాణ్ బెనర్జీ మండిపడ్డారు. జనవరి 21 వరకు టూర్ ఉందని, జనవరి 24,25 తేదీల్లో సమావేశం ఉంటుందని టూర్ ముగిసిన తర్వాత రాత్రి నోటీసు ఇచ్చారని అన్నారు. జనవరి 30,31 తేదీలకు వాయిదా వేయాలని ఎ.రాజా సహా పలువురు చైర్మన్‌ను అభ్యర్థించారని, కానీ వారు నిరాకరించారని అన్నారు. జనవరి 22 సాయంత్రం 4.00 గంటలకు సవరణ అందించాలని తమకు నోటీసులు పంపారని అన్నారు. మొదట క్లాజ్ వారీగా చర్చ జరపాలని నిర్ణయించారని, గురువారం రాత్రి ఇక్కడకి రాగానే, జనవరి 27న సమావేశాన్ని షెడ్యూల్ చేశామని మాటమార్చిందని అన్నారు. జెపిసి సమావేశంలో ప్రతిపక్షాల ప్రవర్తన పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఆరోపించారు. సభలో ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించాయని అన్నారు. తదుపరి సమావేశం జనవరి 27 ఉంటుందని, జనవరి 29న సమర్పణ ఉంటుందని అన్నారు. ప్రతిపక్షాలు ముఖ్యంగా అసదుద్దీన్ ఒవైసీ, జమ్ముకాశ్మీర్ ప్రతినిధులు పాల్గనలేదని, మిర్వాయిజ్ ఉమర్ ఫరూక్‌ను ఆహ్వానించామని చెప్పారని అన్నారు. ప్రతిపక్షాల సూచన మేరకు క్లాజ్ వారీగా చర్చ జరిపేందుకు చైర్మన్ సమావేశాన్ని వాయిదా వేశారని నిషికాంత్ మాట మార్చారు. సమావేశం జనవరి 27న జరగుతుందని, జనవరి 29న స్పీకర్‌కు సమర్పిస్తామని దూబే అన్నారు.

# టిడిఎస్ పథకం రద్దు కోరుతూ పిటిషన్

## తిరస్కరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,జనవరి 24(ఆర్ఎన్ఎ):ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను వసూలుకు అనుసరిస్తున్న టీడీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఓ వ్యక్తి సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనివల్ల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. అయితే, ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. దిల్లీ హైకోర్టును ఆశ్రయించాలంటూ పిటిషనర్‌కు సూచించింది. ప్రతిచోటా అనుసరిస్తున్న టీడీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఆయన తరఫున మరో లాయర్ అశ్వినీ దూబే ఈ వ్యాజ్యాన్ని వేశారు. టీడీఎస్ విధానం సమానత్వపు హక్కుతో పాటు అనేక ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. ఎలాగైనా దీన్ని రద్దు చేయాలని కోరారు. దీనిపై వాదనలు విన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల సారథ్యంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. లోపభూయిష్టంగా ఉన్న ఈ వ్యాజ్యాన్ని తాము విచారణకు స్వీకరించలేమని పేర్కొంది. టీడీఎస్ విధానం అన్ని దేశాల్లోనూ అమలవుతోందని గుర్తు

# 100 శాతం జనన, మరణాల నమోదు జరగాల్సిందే

## అత్యంత సరళీకృతంగా ధ్రువీకరణ పత్రాల జారీ

## ధ్రువీకరణ పత్రాల కోసం ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదు

## కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదు

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో 100 శాతం జనన, మరణాల నమోదుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని, అత్యంత సరళీకృతంగా ధ్రువీకరణ పత్రాల జారీకి కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ఃల్లా విభజన అనంతరం మొదటిసారిగా జనన మరణ సంఘటనల రిజిష్ట్రీక్రరణపై అంతర శాఖల సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శుక్రవారం క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ఏ ఒక్కరూ ఇబ్బందిపడకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించి తల్లీబిడ్డ డిశ్చార్జ్ అయ్యే సమయంలో జనన ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలన్నారు. మరణం సంఘటనల విషయంలో మృతుని పార్థివ దేహాన్ని బంధువులకు అప్పగించే సమయంలో మరణ ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలని ఆదేశించారు. ప్రైవేటు ఆసుపత్రిలో జరిగిన జనన/మరణ సంఘటన విషయంలో జననం/మరణం జరిగిన మూడు రోజుల్లో సంబంధిత ధ్రువీకరణపత్రం అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇళ్లలో జరిగిన జనన సంఘటనల విషయంలో ఆ ప్రాంత పంచాయితీ సెక్రటరీ సమగ్ర విచారణ జరిపి నమోదు చేయాలని, మరణ సంఘటనకు సంబంధించి కర్మకాండలు ముగిసేలోపు సంబంధీకులకు ధ్రువీకరణ పత్రం అందజేయాలన్నారు. ప్రసవాలకు ఆసుపత్రికి వెళ్లేటప్పుడు తీసుకెళ్లాల్సిన పత్రాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఎట్టిపరిస్థితుల్లోనూ ఉండకూడదని స్పష్టం చేశారు. మావేశంలో డీపీవో పి.లావణ్య కుమారి, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి పి.జ్యోతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎం.సుహాసిని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం గణాంక అధికారి లక్ష్మోజి



# నన్ను టార్గెట్ చేస్తూ దిగజారుడు కామెంట్స్.. ఇలాగే వేధిస్తే ఊరుకునేది లేదు!

డబ్బుందన్న గర్వంతో ఎవరినైనా అవమానిస్తారా? దీనికి మన న్యాయవ్యవస్థలో ఆడవారికి ప్రత్యేక రక్షణ కల్పిస్తే బాగుండు అంటోంది హీరోయిన్ హనీ రోజ్ కొంతకాలంగా ఓ బిజినెస్‌మెన్ వేధిస్తున్నాడంటోంది బ్యూటీ. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. నా పేరు వాడితే చాలు ఫ్రీగా పబ్లిసిటీ వస్తుందనుకుంటున్నాడో వ్యక్తి. ఎక్కడపడితే అక్కడ నన్ను మాటలతో వేధిస్తున్నాడు. రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న నేను ఈ వేధింపుల్ని ఎందుకు సహించాలి? నాతో పాటు చాలా మంది సెలబ్రిటీలు అతడి బిజినెస్‌కు సంబంధించిన ఈవెంట్లకు వెళ్తూ ఉండేవాళ్లం. కానీ అతడు తన ఇంటర్వ్యూలలో నన్నే టార్గెట్ చేస్తున్నాడు. ప్రతిసారీ నా పేరే వాడుకుంటున్నాడు. ఇలా ఒకరిగురించి ఇష్టారీతిన మాట్లాడమనేది సంస్కారమనిపించుకోదు. మొదట్లో అతడి మేనేజర్లు కలిసేవారు. తర్వాత ఇతడినీ కలిశాను. అప్పుడు ఎంతో మర్యాదగా మసులుకున్నాడు. కానీ ఓ పబ్లిక్ ఈవెంట్‌లో నన్ను డబుల్ మీనింగ్‌తో పిలిచాడు. ఒకసారి అతడి షాప్‌కు వెళ్లినప్పుడు కూడా మీడియా ముందు నాపై చులకన వ్యాఖ్యలు చేశాడు. అవి నన్నెంతో అసౌకర్యానికి గురి చేశాయి. అప్పుడు నేను మౌనంగానే ఉన్నాను. కానీ ఇంటికి వెళ్లాక ప్రోగ్రామ్ నిర్వాహకులకు కాల్ చేసి నాపై చీప్ కామెంట్లు చేస్తే సహించేది లేదని చెప్పాను. అప్పటినుంచి తన ప్రోగ్రామ్స్‌కు వెళ్లడమే మానేశాను. అయితే నేను హాజరైన ఓ ప్రోగ్రామ్‌కు అతడు గెస్టుగా వచ్చాడు. అతడు వస్తున్నాడన్న విషయం నాకు తెలియదు. అక్కడికి వెళ్లాక నాతో డైరెక్ట్‌గా మాట్లాడలేదు కానీ అందరిముందు మళ్లీ నాపై చవకబారు వ్యాఖ్యలు చేశాడు. తర్వాత మరోసారి తన బిజినెస్ ప్రమోషన్స్‌లో పాల్గొనమని ఆఫర్ ఇచ్చాడు. నేను కుదరదన్నాను. అతడి మేనేజర్.. ఇంకోసారి ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకుంటామని నచ్చజెప్పే ప్రయత్నం చేశాడు. కానీ నేను వారి ఆఫర్‌ను తిరస్కరించాను.




# అమెజాన్ ప్రైమ్‌లో ట్రెండ్ అవుతున్న 'లవ్‌రెడ్డి'

అంజన్ రామచంద్ర, శ్రావణి రెడ్డి జంటగా నటించిన చిత్రం 'లవ్ రెడ్డి' యువ దర్శకుడు స్మరన్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రం గతేడాది అక్టోబర్ 18న థియేటర్స్‌లో రిలీజ్ అయి మంచి టాక్‌ని సంపాదించుకుంది. తాజాగా ఈ మూవీ ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ సంస్థలు ఆహా, అమెజాన్ ప్రైమ్ వీడియోలలో ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతోంది. ఓటీటీ ప్రేక్షకులు ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతున్నారు. అమెజాన్ ప్రైమ్‌లో నేషనల్ వైడ్ ట్రెండింగ్‌లో ఈ చిత్రం నిలిచింది. తమ సినిమా ప్రేక్షకులకు ప్రైమ్ వీడియో ద్వారా మరింతగా రీచ్ కావడం పట్ల మూవీ టీమ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సినిమా కథంతా ఆంధ్ర-కర్ణాటక బార్డర్‌లో ఉన్న ఓ గ్రామంలో జరుగుతుంది. నారాయణ రెడ్డి(అంజన్ రామచంద్ర)కి 30 ఏళ్ల వయసు వచ్చినా పెళ్లి కాదు. ఇంట్లో వాళ్లు ఎన్ని సంబంధాలు చూసినా అమ్మాయి నచ్చలేదని రిజెక్ట్ చేస్తుంటాడు. ఓ సారి బస్‌లో దివ్య(శ్రావణి రెడ్డి)అనే అమ్మాయిని చూసి తొలి చూపులోనే ప్రేమలో పడతాడు. అప్పటి నుంచి లవ్‌రెడ్డిగా మారి ఆ అమ్మాయియే లోకంగా బతుకుతాడు. దివ్య కూడా నారాయణ రెడ్డితో స్నేహం చేస్తుంది. పేమ విషయాన్ని చెప్పకుండానే ఇద్దరు బాగా క్లోజ్ అవుతారు. ఓ రోజు ధైర్యం చేసి నారాయణ తన ప్రేమ విషయాన్ని దివ్యతో చెబుతాడు. దివ్య మాత్రం అతని ప్రపోజల్‌ని రిజెక్ట్ చేస్తుంది. ప్రాణంగా ప్రేమించిన నారాయణ రెడ్డిని దివ్య ఎందుకు రిజెక్ట్ చేసింది? ఆమె నిజంగానే నారాయణను ప్రేమించలేదా? దివ్య ఎంట్రీతో నారాయణ రెడ్డి లైఫ్ ఎలా టర్న్ అయింది? వీరి ప్రేమ కథ చివరికి ఎక్కడికి చేరింది? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# కర్ణాటకకు డ్రాగన్?

ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'డ్రాగన్' (ప్రచారంలో ఉన్న టైటిల్). ఈ చిత్రంలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటించనున్నారని తెలిసింది. కాగా ఈ సినిమా చిత్రీకరణను ఈ నెల మూడో వారంలో ప్రారంభించనున్నారని ఫిల్మ్‌నగర్ సమాచారం. కర్ణాటక లొకేషన్స్‌లో తొలి షెడ్యూల్‌ను ప్రశాంత్ నీల్ ప్లాన్ చేశారని టాక్. ఇక విదేశాల్లో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను పూర్తి చేసుకుని, ఆల్రెడీ హైదరాబాద్ చేరుకున్నారు ఎన్టీఆర్. సో... ఈ నెలాఖర్లో 'డ్రాగన్' మూవీ కోసం ఎన్టీఆర్ కర్ణాటకకు వెళ్తారని ఊహించవచ్చు. మరోవైపు ఎన్టీఆర్ హిందీలో 'వార్ 2' అనే మూవీ చేస్తున్నారు. హృతిక్ రోషన్ మరో హీరోగా నటిస్తున్న ఈ మూవీకి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. స్పై యాక్షన్ డ్రామా 'వార్ 2' చిత్రం ఆగస్టు 14న విడుదల కానుంది.





# బాలీవుడ్‌లో దూసుకెళ్తున్నా రష్మిక..

## ఈ ఏడాది మూడు సినిమాలు!

హీరోయిన్ రష్మికా మందన్నా కెరీర్‌లో రానున్న తొలి హారర్ మూవీ 'థామా'. ఈ చిత్రంలో ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటిస్తున్నారు. హారర్ మూవీ 'వంజ్య'తో హిట్ కొట్టిన దర్శకుడు ఆదిత్యా సర్పోత్తా ఈ సినిమాకు దర్శకుడు. 'బాలీవుడ్ నిర్మాత దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ మూవీ చిత్రీకరణ గత ఏడాది విడుదలైంది. తొలి షెడ్యూల్‌ను ముంబైలో జరిపారు. సెకండ్ షెడ్యూల్‌ను గతేడాది డిసెంబరు చివరి వారంలో ఢిల్లీలో ప్రారంభించారు. న్యూ ఇయర్ బ్రేక్ తీసుకుని, మళ్లీ ఈ వారంలో 'థామా' చిత్రీకరణను ప్రారంభిస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.